


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 01-09-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 306 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ

# కన్నుమూత

### ఢిల్లీ కంటోన్మెంట్‌లోని ఆర్మీ రీసెర్చ్, రెఫరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు

### అభిజిత్ ముఖర్జీ ట్విటర్ ద్వారా వెల్లడి

ఢిల్లీ: మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఇక లేరు. ఢిల్లీ కంటోన్మెంట్‌లోని ఆర్మీ రీసెర్చ్, రెఫరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన తనయుడు అభిజిత్ ముఖర్జీ ట్విటర్ ద్వారా వెల్లడించారు. అనారోగ్యంతో ఈ నెల 10న ఆస్పత్రిలో చేరిన 84 ఏళ్ల ప్రణబ్ ముఖర్జీకి మెదడులో రక్తం గడ్డ కట్టినట్టు గుర్తించిన వైద్యులు క్లిష్టమైన శస్త్రచికిత్స చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఆయనకు కరోనా పాజిటివ్‌గా కూడా నిర్ధాంణ అయింది. అప్పటి నుంచి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రణబ్ ఆరోగ్య పరిస్థితి మరింతగా విషమించడంతో సోమవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు.

**బహుముఖ ప్రజ్ఞాశాలి..**

'ప్రణబ్ దా'గా సన్నిహితులు ఆత్మీయంగా పిలుచుకొనే 84 ఏళ్ల ప్రణబ్ ముఖర్జీ భారత రాజకీయాల్లో అత్యంత

తరువాయి 7లో..


(ఫైల్ ఫొటో)

## ప్రణబ్ జీవిత చరిత్ర

ప్రణబ్ ముఖర్జీ 1935 డిసెంబర్ 11న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని బీర్భూమ్ జిల్లాలో ఉన్న మిరాఠి గ్రామంలో జన్మించారు. ఎంఏ(చరిత్ర), ఎంఏ(రాజనీతిశాస్త్రం), ఎల్ఎల్‌బీ, డీ.లిట్ (విద్యాసాగర్ కాలేజీ) వంటి విద్యార్హతలు సంపాదించారు. చదువు పూర్తయిన అనంతరం కొంతకాలం టీచర్, జర్నలిస్టుగా పనిచేశారు.

**రాజకీయ జీవితం**

1969లో తొలిసారిగా రాజ్యసభకు ఎన్నిక
1975, 81, 93, 1999లోనూ రాజ్యసభకు ఎన్నిక
1980-85 వరకు రాజ్యసభలో అధికారపక్ష నేత
1973-74 కాలంలో పారిశ్రామికాభివృద్ధి శాఖ ఉపమంత్రిగా
1974లో కొన్నినెలలు రవాణా, నౌకాయాన ఉపమంత్రిగా...
1974-75లో ఆర్థికశాఖ ఉపమంత్రిగా..
1975-77లో రెవిన్యూ, బ్యాంకింగ్ సహాయమంత్రిగా..
1980-82లో వాణిజ్యం, గనుల కేబినెట్ మంత్రిగా..
1982-84లో ఆర్థికమంత్రిగా..

తరువాయి 2లో..

## ప్రముఖుల సంతాపం

# ప్రధాని ప్రగాఢ సంతాపం



న్యూఢిల్లీ : మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సహా పలువురు ప్రముఖులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి భవన్‌ను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత ప్రణబ్ ముఖర్జీదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతించారు. గొప్ప రాజనీతిజ్ఞుడు, మేథావిని దేశం కోల్పోయిందని అన్నారు. దేశ అభివృద్ధికి ప్రణబ్ విశేషంగా కృషి చేశారని అన్నారు.

రాజకీయాలు, వర్గాలకు అతీతంగా ప్రణబ్ ముఖర్జీ అందరికీ ఆరాధ్యులని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. పలు పాలనా విధానాలపై ఆయన చేసిన సూచనలు సదా స్మరణీయమని చెప్పారు. భారతరత్న ప్రణబ్ ముఖర్జీ

తరువాయి 2లో..

# సీఎం జగన్ దిగ్భ్రాంతి



అమరావతి : మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ (84) మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రణబ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో సంక్షోభాలను పరిణితితో పరిష్కరించిన తీరు ఆదర్శణీయం అని కొనియాడారు. రాష్ట్రపతిగా, కేంద్రమంత్రిగా ప్రణబ్ దేశానికి ఎంతో సేవలు చేశారని ప్రశంసించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తున్నానని, అతని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

**ముఖర్జీ సేవలు అజరామరం : గవర్నర్ బిశ్వ భూషణ్**

ప్రణబ్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్


తరువాయి 2లో..

## వచ్చే ఏడాది జనవరి 1 నుంచి

# సమగ్ర భూ సర్వే

- అర్బన్ ప్రాంతాల్లోనూ సమగ్ర భూ సర్వే - ఆ మేరకు సర్వే బృందాల పెంపు
- భూ సర్వే వివాదాల పరిష్కారానికి మొబైల్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు - అక్కడికక్కడే వివాదాల పరిష్కారంపై దృష్టి
- గ్రామ సభల ద్వారా ప్రజలు, రైతుల్లో అవగాహన - సమగ్ర భూ సర్వే కోసం డ్రోన్లు, రోవర్లు, బేస్‌స్టేషన్లు, సర్వే రాళ్లు ఏర్పాటు
- సర్వేయర్లకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ - గ్రామ సచివాలయాల్లో సబ్ రిజిస్ట్రార్ సేవలు

### సమగ్ర భూ సర్వేపై సీఎం వైయస్ జగన్ ఆదేశాలు




అమరావతి: రాష్ట్రంలో సమగ్ర భూ సర్వేపై క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్. జగన్ సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ సీఎం, రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్, సీఎస్ నీలం సాహ్నీ, సీసీఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్‌ప్రసాద్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ అండ్ ఐజీ సిద్ధార్థజైన్‌తో పాటు, పలువురు అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలం తక్కెళ్లపాడులో ప్రయోగాత్మకంగా చేపట్టిన భూ సర్వే వివరాలను సమావేశంలో అధికారులు సీఎం వైయస్ జగన్‌కు వివరించారు. గతంలో కమతాలు 182 కాగా ఇప్పుడు 631 కమతాలు ఉన్నాయని

తరువాయి 2లో..

#### మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మరణం పట్ల

### విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సంతాప సందేశం



ఋషికేశ్ : భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ శివైక్యమవడం పట్ల చింతిస్తున్నామని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు తమ సంతాప సందేశాన్ని ప్రకటించారు. రాజకీయాలతో సమానంగా ఆధ్యాత్మిక చింతనకూ ప్రాధాన్యమిచ్చేవారు. పీవీ తర్వాత పీఠాలు, మఠాలను ప్రోత్సహించిన






### ఆస్పత్రి నుంచి అచ్చెన్నాయుడు డిశ్చార్జ్



మంగళగిరి: మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈఎస్ఐ కేసులో అరెస్టయిన ఆయనకు ఇటీవల కరోనా సోకడంతో గుంటూరు జిల్లా మంగళగిరి ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఆయనకు నిర్వహించిన పరీక్షలో కరోనా నెగటివ్ రావడంతో ఈరోజు వైద్యులు డిశ్చార్జ్ చేశారు. ఈఎస్ఐ కేసులో ఇప్పటికే

తరువాయి 2లో..

### వైఎస్సార్ సీపీలో చేరిన చలమలశెట్టి సునీల్



అమరావతి : తెలుగుదేశం పార్టీకి మరో షాక్ తగిలింది. ఆ పార్టీ నేత చలమలశెట్టి సునీల్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షం లో ఆయన సోమవారం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, మంత్రులు కురసాల కన్నబాబు, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ,

తరువాయి 2లో..

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ 6 వ వార్డ్ లో గల పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను పరిధిలో 7 వా వార్డులో గల మిధిలాపురి ఉడా కాలనీ 11కెవి పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఇతర మరమ్మత్తులు కారణంగా ఈ రోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆర్టీసీ డిపో, ఓల్డ్ మధురవాడ మెట్టు, రిజిస్టర్ ఆఫీస్ ఏరియా, షిప్‌యార్డ్ లేఅవుట్, మొగదారమ్మ ఆలయ ప్రాంతం,ఖుషి షాపింగ్ ప్రాంతం మరియు మిధిలపురి ఉడా కాలనీ తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజనల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విద్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

### డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించిన జి.వి.ఎం.సి. కమీషనరు

విశాఖపట్నం : జి.వి.ఎం.సి. ప్రధాన కార్యాలయం సమావేశపు మందిరం నుండి డయల్ యువర్ కమిషనర్ ప్రోగ్రామును జి.వి.ఎం.సి. కమీషనర్ డా. జి. సృజన, టోల్ ఫ్రీ నం. 1800-4250-0009 ద్వారా ఉదయం 10.00 గం. నుండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు. స్వీకరించిన విజ్ఞప్తులను స్వయంగా పరిష్కరించి తగు నివేదిక వెంటనే సమర్పించు నిమిత్తం ఆయా విభాగాల అధికారులను/జోనల్ కమిషనర్లకు పంపించారు. ఇందులో 1వ జోనుకు సంబందించి 03 ఫిర్యాదులు, 2వ జోనుకు సంబందించి 02, 3వ జోనుకు సంబందించి 05, 4వ జోనుకు సంబందించి 03, 5వ జోనుకు సంబందించి 07, 6వ జోనుకు సంబందించి 02, పి.డి. (యు.సి.డి) సంబందించి 01, సి.ఇ. నకు సంబందించి 01, మొత్తము 24 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు.

## పేరి శ్రావణ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన 98వ వార్డు పలువురు యువకులు



సింహాచలం: 98 వ వార్డుకు చెందిన పలువురు యువకులు నాడు బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బీజేపీ లో చేరారు.

విశాఖపట్నం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీందర్ రెడ్డి భారతీయ జనతా ఎస్ సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కే ఎన్ పి చక్రవర్తి భారతీయ జనతా యువమోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు కేతినేని సురేంద్ర మోహన్ భారతీయ జనతా యువమోర్చా జోనల్ ఇంచార్జ్ పేరి శ్రావణ్ కుమార్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ట్రెజరర్ ఉప్పిలి వంశీ యాదవ్ భారతీయ జనతా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధర స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భీమిలి నియోజకవర్గం 98వ వార్డు కమిటీలను బూత్ కమిటీలను పూర్తిస్థాయిలో వేయాలని భవిష్యత్తులో కార్యాచరణ బద్ధంగా పనిచేయాలని ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పని చేయాలని పార్టీ నాయకులకు కార్యకరతలకు సూచించారు.

# అనవసరంగా బయట తిరిగే వారిపై దృష్టి



శ్రీకాకుళం : శ్రీకాకుళం పట్టణంలో కోవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. కోవిడ్ వ్యాప్తిని అరికట్టుటలో ప్రజలు భాగస్వామ్యం వహించాలని పిలుపునిచ్చారు. అనవసరంగా ఎట్టి పరిస్థితుల్లోనూ బయట తిరగరాదని కోరారు. అనవసరంగా తిరిగే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయుటకు కూడా సిద్ధం అవుతున్నారు. శ్రీకాకుళం పట్టణంలో కేసులు పెరుగుతున్న దృష్ట్యా రెవిన్యూ డివిజనల్ అధికారి ఐ.కిషోర్, పట్టణ పర్యవేక్షణ అధికారి టి.వేణుగోపాల్ నగర పాలక సంస్థ అధికారులు, పోలీసు అధికారులు, పట్టణ ప్రత్యేక అధికారులు తదితర కోర్ కమిటి సభ్యులతో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. సోమ వారం నుండి రోజు వారీ వ్యాపార కార్యకలాపాలు యధావిధిగా ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేసారు. మధ్యాహ్నం ఒంటి గంట తరువాత మందుల దుకాణాలు మినహా ఏ ఇతర దుకాణాలు, చిల్లర దుకాణాలతో సహా, తెరవడానికి వీల్లేదని స్పష్టం చేసారు. అమలులో ఉన్న 144 వ సెక్షన్ ను మరింత పకడ్బందీగా అమలు చేయుటకు నిర్ణయించారు. ఒంటి గంట తరువాత ఏ ఒక్క వ్యక్తి కూడా అనవసరంగా బయట తిరగరాదని స్పష్టం చేసారు. అనవసరంగా తిరిగే వారిపై జరిమానా విధించుటకు కూడా వెనుకాడరాదని నిర్ణయించారు. కంటైన్మెంటు జోన్లలో తిరగడాన్ని మరింత కఠినంగా పర్యవేక్షించాలని సమావేశంలో నిర్ణయించారు. శ్రీకాకుళం పట్టణంలోకి ప్రవేశాన్ని మధ్యాహ్నం ఒంటి గంట నుండి మరుచటి రోజు ఉదయం 6 గంటల వరకు మరింత పక్కాగా పర్యవేక్షించుటకు సంకల్పించారు. శ్రీకాకుళం పట్టణంలోకి ప్రవేశించే ముఖ్యంగా ఆరు మార్గాలు తోటపాలెం జంక్షన్, బలగ ఏసిబి కార్యాలయం మార్గం, పొన్నాడ బ్రిడ్జి, అరసవల్లి జంక్షన్, రామలక్ష్మణ జంక్షన్, కిల్లిపాలెం జంక్షన్ ను గుర్తించి, పనులు లేకుండా అనవసర రాకపోకలను నిరోధించుటకు చర్యలు చేపడుతున్నారు. అనవసరంగా తిరిగే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడేది లేదని రెవిన్యూ డివిజనల్ అధికారి కిషోర్ తెలిపారు. కోవిడ్ ను పారద్రోలి ఆరోగ్య శ్రీకాకుళంను చేయుటకు ప్రజలు సహకరించాలని ఆర్.డి.ఓ కోరారు. అత్యవసరం అయితే మినహా ప్రజలు బయట తిరగరాదని జిల్లా కలెక్టర్ జె నివాస్ ఇప్పటికే పలుమార్లు ప్రజలకు విజ్ఞప్తి చేసిన సంగతి విదితమే. అత్యవసర పనులకు బయటకు వచ్చే వారు మాస్కు విధిగా ధరించాలని, ఫేస్ షీల్డు ధరించాలని కోరారు. చేతులు తరచూ శుభ్రపరచుకోవాలని, ప్రతి చోట ముఖ్యంగా దుకాణాలు, మార్కెట్ల వద్ద భౌతిక దూరం పాటించాలని అయన పిలుపునిచ్చిన సంగతి విదితమే. లాక్ డౌన్ విజయవంతం : శ్రీకాకుళం నగరంలో ఆదివారం విధించిన లాక్ డౌన్ విజయవంతం అయింది. నగరంలో కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్ జె నివాస్ ఆది వారం లాక్ డౌన్ విధింపు నిర్ణయం తీసుకున్నారు. రెండవ వారం కూడా పూర్తి స్థాయిలో లాక్ డౌన్ విజయవంతం అయింది. ప్రజల్లో సైతం లాక్ డౌన్ ఉండాలనే ఆలోచన ఇందుకు కలసి వచ్చింది.

లాక్ డౌన్ కాలంలో జిల్లా, నగర వాసులు చక్కటి సహకారం అందించడం జరుగుతోంది. ఆది వారం రోజున కూరగాయలు, చేపలు, మాంసం మార్కెట్లలో అత్యధిక రద్దీగా ఉండటం, కరోనా వ్యాప్తికి కారణం అవుతుండటం వంటి కారణాల దృష్ట్యా ఆది వారం లాక్ డౌన్ విధించారు.

# సీపీఎస్ విధానం రద్దు చేయాలి

### పెన్షన్ వారసత్వం కొనసాగించాలి

### పీసీసీ కార్యదర్శి మూల వెంకట్‌రావు డిమాండ్



విశాఖసిటీ : ఉద్యోగుల సామాజిక భద్రతకు గొడ్డలిపెట్టుగా మారిన సిపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని పిసిసి కార్యదర్శి మూల వెంకట్రావు కోరారు. దేశంలో పెన్షన్ విధానానికి 150 ఏళ్ల చరిత్ర ఉంది. పెన్షన్ ఉద్యోగుల ఇతరేతర హక్కులకంటే పెన్షన్ హక్కు ప్రధానమైంది. పెన్షన్ ఉద్యోగులకు ఆస్తి హక్కులాంటిదని రాజ్యాంగం, న్యాయస్థానాలు పేర్కొన్నాయి. ప్రభుత్వం నియమించిన కమిటీలు వీటి కన్నా ఎక్కువ కాదు. ఉద్యోగులకు ఇతరేతర హక్కులకంటే పెన్షన్ హక్కు ప్రధానమైంది. పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు రక్షణ ఉద్యోగులకు ఉన్న హక్కు వీరికి ఎందుకు ఉండకూడదు అని అంతటా విమర్శలు వినిపిస్తున్నాయి. వృద్ధాప్యంలో

సామాజిక భద్రత కల్పిస్తున్న డిఫైన్డ్ పెన్షన్ పథకాన్ని తొలగించి సిపిఎస్ విధానాన్ని అనాలోచితంగా ప్రవేశపెట్టారు.గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఎన్నికల సమయంలో, పాదయాత్రలో సిపిఎస్ విధానాన్ని అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే రద్దు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. గత పాలకులు కమిటీలు వేసి కాలయాపన చేశారని అన్నారు. అందుకు ప్రతిఫలం అనుభవించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్న మాట మీద నిలబడతారని భావించి ఉద్యోగులు గత ఎన్నికల్లో గెలిపించారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో అనునిత్యం మీవెంటే వుండి రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్న ఉద్యోగులకు అడిగిన వారికి అన్ని చేస్తున్నారు. రాష్ట్రంలో నిత్యం సమస్య ఉద్యోగులకు ఒక అన్న లాగ వెంటనే అందుకొని సిపిఎస్ విధానం రద్దు చేసి ఆదుకోవాలి. మీలాంటి డైనమిక్ ముఖ్యమంత్రి మాత్రమే ఇలాంటి గొప్ప నిర్ణయాలు తీసుకోగలరు అని ఆశిస్తున్నాను.

## విశాఖలో కారు దగ్ధం..ప్రయాణీకులు సురక్షితం

గోపాలపట్నం: విశాఖ జిల్లా గోపాలపట్నం కుమారి కల్యాణ మండపం సమీపంలో కారులో హఠాత్తుగా మంటలు చెలరేగాయి. అందులో ప్రయాణిస్తున్న నలుగురూ అప్రమత్తమై కారు దిగి పరుగులు తీశారు. చూస్తుండగానే కారు కాలిపోయింది. పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.

## ఈ రక్షాబంధన్ పై పోలీస్ శాఖ అవగాహన సదస్సు

**- ఏపి సిఐడి విభాగం మరియు సైబర్ పీస్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహణ**



విశాఖపట్నం (రూరల్) : సాంకేతిక అభివృద్ధితో సైబర్ నేరాలు గణనీయంగా పెరుగుతున్న నేపద్యంలో మహిళలు, విద్యార్థులు,గృహిణుల భద్రత,రక్షణ దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాఖీ పండుగను పురస్కరించుకుని మహిళల అభ్యున్నతి కోసం తేదీ.03.08.2020 నుండి ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ - ఏపి సిఐడి విభాగం మరియు సైబర్ పీస్ ఫౌండేషన్ సంయుక్తంగా సైబర్ సేఫ్టీ అవేర్‌నెస్ ప్రోగ్రాంను ఆగస్ట్ 31వ తేదీ వరకు ఈ-రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఆన్ లైన్ ద్వారా ప్రతిరోజు 34 మంది సైబర్ ఎక్స్పర్ట్ లతో అవగాహన సదస్సు ను నిర్వహించినారు.

సైబర్ నేరాలపై మహిళలకు, ఉద్యోగస్తులు, విద్యార్థులు అవగాహనను ఏ.పి పోలీస్ "యూ ట్యూబ్" చానాల్ లింక్ ద్వారా ఆన్లైన్ లో అవగాహన కల్పిస్తూ ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు గూర్చి మరియు మహిళలు వేధింపులకు గురి కాకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పిస్తూ, తరగతులను ప్రసారం చేయబడినది. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి గౌతమ్ సవాంగ్, మరియు అదనపు డీజీపీ పి.వి.సునిల్ కుమార్ ఈ-రక్షాబంధన్ ముగింపు సందర్భంగా అన్ని జిల్లాల ఎస్పీలతో, కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విశాఖపట్నం జిల్లాలో ఉన్న విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈ నెల రోజుల కార్యక్రమంలో ప్రత్యక్ష వీక్షణం ద్వారా సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించినందుకు పోలీస్ డిపార్ట్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ-రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం వలన సైబర్ నేరాలకు గురైతే ఎవరికి రిపోర్ట్ చేయాలి సదరు కేసులను ఎక్కడ ఫిర్యాదు చేయాలి అనే విషయాలను మరియు ప్రజలు సైబర్ నేరాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలను తెలియజేసినందుకు విశాఖపట్నం జిల్లా ఎస్పీ. బి.కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రణబ్ జీవిత చరిత్ర

1991-96లో ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడిగా..
1993-95లో వాణిజ్యశాఖ మంత్రిగా..
1995-96లో విదేశాంగమంత్రిగా.. విధులు నిర్వర్తించారు
జంగీపూర్ నుంచి 2004లో లోక్‌సభకు ఎన్నిక
2004-06లో రక్షణశాఖ మంత్రిగా..
2006-09లో విదేశాంగమంత్రిగా..
2009-2012లో ఆర్థికమంత్రిగా పనిచేశారు
2012లో దేశ 13వ రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు.

## 2023 ఆగస్టు నాటికి రాష్ట్రవ్యాప్తంగా భూ సర్వే పూర్తి

వెల్లడి. వాస్తవానికి కమతాల సంఖ్య కన్నా సర్వే నెంబర్లు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. 631 కమతాలకు 829 సర్వే నంబర్లు ఉన్నాయని చెప్పారు. రికార్డుల స్వచ్ఛీకరణ (ప్యూరిఫికేషన్) రైతులకు మరింత మేలు చేస్తుందన్న అధికారులు దశాబ్దాల తరబడి నెలకొన్న సమస్యలు పారదర్శకత వల్ల తీరిపోతాయని, రైతుకు పూర్తి హక్కులు దఖలు పడతాయని వెల్లడి. సర్వే సందర్భంగా తలెత్తే సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరించేందుకు మొబైల్ ట్రిబ్యునల్స్ ఉంటాయని సమావేశంలో అధికారులు వెల్లడించారు. వివాదాలకు తావు లేకుండా భూ సమస్యలను పరిష్కరించడానికి ఆ ట్రిబ్యునల్స్ సహాయ పడతాయని వారు తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సమగ్ర భూ సర్వే చేస్తున్న తొలి రాష్ట్రం మనదే అని పేర్కొన్న అధికారులు

**సచివాలయాల్లో సబ్ రిజిస్ట్రార్ సేవలు:**

గ్రామ సచివాలయంలో సబ్ రిజిస్ట్రార్ సేవలు అందాలన్న సీఎం వైయస్

జగన్ దీని వల్ల రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతాయని, ఎక్కడా పొరపాట్లకు తావు లేకుండా ఎప్పటికప్పుడు వివరాలు నమోదు అవుతాయని వెల్లడి అంతే కాకుండా ఏమైనా సమస్యలు ఉంటే.. వెంటనే పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని వివరించిన సీఎం. భూ సర్వే కోసం కొనుగోలు చేసిన పరికరాలు గ్రామ సచివాలయానికి అందుబాటులో ఉండాలన్న ముఖ్యమంత్రి ఇప్పుడు కొన్న పరికరాలన్నీ గ్రామ సచివాలయాల్లో ఉంచాలని నిర్దేశించిన సీఎం.

భవిష్యత్తులో ఎలాంటి భూ లావాదేవీలు జరిగినా వాటిని వినియోగించుకునే వీలు ఉంటుందని పేర్కొన్న సీఎం మంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్న సీఎం. వచ్చే ఏడాది, జనవరి 1న ప్రారంభించే సమగ్ర భూ సర్వేను దాదాపు రెండున్నర సంవత్సరాలలో, 2023, ఆగస్టు నాటికి పూర్తి చేసే దిశగా కార్యాచరణ చేపట్టాలని సీఎం శ్రీ వైయస్ జగన్ ఆదేశం. అన్ని మండలాల్లో ఒకేసారి సమగ్ర భూసర్వే ప్రారంభించాలన్న అలాగే అర్బన్ ప్రాంతాల్లో కూడా సర్వే చేయాలని ఆదేశం దీని కోసం ప్రస్తుతం ఏర్పాటు చేసుకున్న 4500 బృందాలను పెంచుకోవాలన్న ముఖ్యమంత్రి సర్వే చేస్తున్న సమయంలో వచ్చే వివాదాలను వెంటనే పరిష్కరించేలా యంత్రాంగాన్ని తీర్చిదిద్దాలన్న సీఎం. సమగ్ర భూ సర్వేపై గ్రామ సచివాలయాల్లో విస్తృత ప్రచారం చేయాలన్న అందు కోసం గ్రామ సచివాలయాల్లో పోస్టర్లను ఏర్పాటు చేయాలన్న అన్నారు.

**మౌలిక సదుపాయాలు:**

సమగ్ర భూ సర్వే కోసం కావాల్సిన రాళ్లు ప్రత్యేక డిజైన్‌లో ఉండాలన్న సీఎం సర్వే ప్రారంభం అయ్యే నాటికే అవసరమైన పరికరాలు, డ్రోన్లు, రోవర్లు, బేస్ స్టేషన్లు, మొబైల్ ట్రిబ్యునల్స్, సర్వే బృందాలకు అవసరమైన వాహనాలు ఏర్పాటు చేసుకోవాలన్న అంతే కాకుండా వాటి వినియోగంపై సర్వేయర్లకు పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలని ఆదేశించిన ముఖ్యమంత్రి గ్రామ సచివాలయాల్లో సంబంధిత సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్న మొత్తం 3 అంశాల్లో నైపుణ్యాలను పెంచుకునేలా ఆ శిక్షణ ఇస్తున్నట్టుగా వివరించిన అధికారులు.

**సర్వే ప్రక్రియ:**

భూ సర్వే చేయగానే రోవర్ నుంచి నేరుగా ఆన్‌లైన్ పద్ధతుల్లో కంప్యూటర్లో పూర్తి వివరాలు నమోదవుతాయని తెలిపిన అధికారులు. మధ్యలో ఏ వ్యక్తీ కూడా వాటిని మార్పులు, చేర్పులు చేయలేరని వెల్లడి. 1930 తర్వాత జరుగుతున్న సమగ్ర భూ సర్వేపై గ్రామ సభల ద్వారా ప్రజలు, రైతుల్లో అవగాహన కల్పించాలని ఆదేశించిన సీఎం. సమగ్ర భూ సర్వే లక్ష్యాలపై వారికి సమగ్ర సమాచారం అందించడంతో పాటు, దాని వల్ల భూ యజమానులకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్న అన్నారు. మరోవైపు ఇప్పటికే పెండింగులో ఉన్న భూవివాదాల పరిష్కారానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని సీఎంకు తెలిపిన అధికారులు రెవిన్యూ కోర్టులో 52,866 వివాదాలు ఉండగా, వెబ్ ల్యాండ్ పొరపాట్లకు సంబంధించిన 79,405 వివాదాల పరిష్కారానికి డ్రైవ్ చేస్తున్నామని వెల్లడి.

## ప్రముఖుల సంతాపం ప్రధాని ప్రగాఢ సంతాపం

కన్నుమూతతో దేశం విషాదంలో కూరుకుపోయిందని ప్రధాని వ్యాఖ్యానించారు.

**ప్రణబ్ భరతమాత ముద్దుబిడ్డ : రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్**

ప్రణబ్ ముఖర్జీ గొప్ప రాజనీతిజ్ఞుడని, ఆయన మరణం దేశానికి తీరని లోటని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సంతాపం వ్యక్తం చేశారు. భరతమాత ముద్దుబిడ్డ ప్రణబ్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఇక ప్రణబ్ ముఖర్జీ క్రమశిక్షణ, అంకిత భావంతో దేశానికి సమున్నత సేవలు అందించారని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. దివంగత నేతకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**గొప్ప నేతను కోల్పోయాం : అమిత్ షా**

దేశం గొప్ప రాజకీయ నేతను కోల్పోయిందని హోంమంత్రి అమిత్ షా ప్రణబ్ ముఖర్జీ మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. భారత్ గొప్ప రాజనీతిజ్ఞుడిని కోల్పోయిందని, ఆయన మాతృభూమికి ఎనలేని సేవ చేశారని ప్రస్తుతించారు.

**రాహుల్ సంతాపం**

మాజీ రాష్ట్రపతి, భారతరత్న ప్రణబ్ ముఖర్జీ మృతి పట్ల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రణబ్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ప్రణబ్ మృతి పట్ల యావత్ జాతి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తోందని రాహుల్ అన్నారు.

### సీఎం జగన్ దిగ్భ్రాంతి

గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దేశ 13వ రాష్ట్రపతిగా ప్రణబ్ సేవలు అజరామరం అని కొనియాడారు. ఐదు దశాబ్దాల పాటు దేశానికి ఎంతో సేవ అందినారని ప్రశంసించారు. బహుళపార్టీ వ్యవస్థలో ఏకాభిప్రాయ సాధకునిగా ప్రశంశలు అందుకున్న వ్యక్తి ప్రణబ్ అని కొనియాడారు. ముఖ్యమైన చట్టాల రూపకల్పనలో ప్రణబ్ కీలక భూమికను పోషించారని గుర్తుచేశారు. ప్రొఫెసర్ గా, జర్నలిస్టు గా,రచయత గా,ఆర్థిక వేత్త గా పార్టీలకతీతంగా వారు దేశానికి చేసిన సేవ మహోన్నతం. ఆయన మరణానికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.

**- సోము వీర్రాజు, భాజపా రాష్ట్ర అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్**

దేశం పెద్ద రాజనీతిజ్ఞుడ్ని కోల్పోయిందంటూ రాష్ట్రప?తి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సంతాపం తెలిపారు. ప్రజా జీవితంలో మహోన్నత నేత అని, ఆయన భరత మాతకు ఓ రుషి మాదిరిగా సేవ చేశారని రాష్ట్రపతి కోవింద్ కొనియాడారు. అత్యంత విలువైన బిడ్డల్లో ఒకరిని కోల్పోయినందుకు దేశం శోకిస్తోందని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, ప్రజలందరికీ సంతాపం తెలిపారు. కాగా, గత కొద్ది రోజులుగా కరోనాతో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రణబ్.. సోమవారం సాయంత్రం మృతి చెందిన విషయం తెలిసిందే.

**మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మరణం పట్ల**

### విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సంతాప సందేశం

మహోన్నత వ్యక్తి ప్రణబ్ ముఖర్జీని అన్నారు. హిందూ ధర్మం విశ్వవ్యాప్తం కావాలని ప్రణబ్ పరితపించేవారు. ఆయన కుటుంబానికి విశాఖ శ్రీ శారదాపీఠం సానుభూతి ప్రకటిస్తోందని స్వరూపానందేంద్ర ఓ ప్రకటన విడుదల చేశారు.

## వైఎస్సార్ సీపీలో చేరిన చలమలశెట్టి సునీల్

ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, పెండెం దొరబాబు, దాడిశెట్టి రాజా, పర్వత పూర్ణచంద్రప్రసాద్, పెద్దాపురం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త దవులూరి దొరబాబు తదితరులు పాల్గొన్నారు. కాగా చలమలశెట్టి సునీల్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటరీ స్థానం నుంచి టీడీపీ తరఫున పోటీ చేయగా, వైఎస్సార్ సీపీ అభ్యర్థి వంగా గీతా చేతిలో ఓటమి పాలైయ్యారు.

## ఆస్పత్రి నుంచి అచ్చెన్నాయుడు డిశ్చార్జ్

అచ్చెన్నాయుడుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అనంతరం అచ్చెన్నాయుడు నేరుగా శ్రీకాకుళం జిల్లాలోని తన స్వగ్రామం నిమ్మాడకు బయల్దేరి వెళ్లారు.




31వ వార్డ్ లో శ్రీ రామ సాయి కాశీ విశ్వేశ్వర ఆలయం కృష్ణా గార్డెన్స్ వద్ద శ్రీ గణపతి నవరాత్రులు సందర్భంగా ఆలయం వద్ద, రోడ్డు పై ఉన్న యాచకులకు అన్నదానం చేస్తున్న వార్డ్ మాజీ కార్పొరేటర్, సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్ వానపల్లి రవికుమార్, ఆలయ కమిటీ కార్యదర్శి సారిపల్లి మహేష్, క్యాషియర్ ముగాడ శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు లెనిన్, రాజు, తేజ, అచ్చిబాబు పాల్గొన్నారు.

# చోడవరం లో ముగిసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**- ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన కార్యసిద్ధి విఘ్నేశ్వరుడు - పులకించిన భక్తజనం - వేద పండితుల ఆశీర్వచనాలు**





భక్తులకు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందజేస్తున్న అర్చకులు - విశేష అలంకరణ లో కార్యసిద్ధి విఘ్నేశ్వరునికి అర్చన చేస్తున్న ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు

చోడవరం : జిల్లాలోనూ మరో కాణిపాకంగా విరాజిల్లుతున్న చోడవరం స్వయంభూ విగ్నేశ్వర స్వామి ఆలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఆదివారం రాత్రి తో ముగిసాయి. ఉత్సవాల ముగింపు కార్యక్రమాల్లో భాగంగా స్వామి వారు ఉదయం నిజ రూపంలోనూ, సాయంత్రం విగ్నేశ్వర స్వామి వారి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు ఆధ్వర్యంలో కార్యసిద్ధి విగ్నేశ్వర స్వామివారికి విశేష అలంకరణలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం వేద పండితులచే పూజా కార్యక్రమాలు నిర్వహించి, పండితుల ఆశీర్వచనాలను అందజేసి, విగ్నేశ్వర స్వామికి నైవేద్యంగా సమర్పించిన లడ్డూ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు జయదేవ్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక వైసీపీ నాయకులు, శ్రీ బాల గణపతి సేవా సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సత్యగంగరాజుకు డాక్టరేట్ వరించింది

**అభినందించిన ట్రస్ట్ సభ్యులు, ప్రజలు**



సబ్బవరం : మథర్ ఛారిటబుల్ అధ్యక్షునకు డాక్టరేట్ వరించింది. ఇంటర్నేషనల్ గ్లోబల్ పేస్ యూనివర్శిటీ ఆఫ్ అమెరికా ఈ డాక్టరేట్‌ను ఈనెల 29న బెంగుళూరులో యూనివర్శిటీ వీసీ డాక్టర్ జార్జి చేతులు మీదుగా సత్యగంగరాజు అందుకున్నారు. గత ఆరు సంవత్సరాలుగా చేస్తున్న సేవలకు గాను డాక్టర్ ఆఫ్ సోషల్‌వర్క్, విద్య మరియు యూత్ డెవలప్‌మెంట్ అనే అంశంపై ఈ అవార్డు ప్రదానం చేయడం జరిగింది. మథర్ ఛారిటబుల్ కార్యాలయంలో ఆదివారం ట్రస్టు సభ్యులు, ప్రజలు ఛైర్మన్ సత్యగంగరాజును ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా సత్య గంగరాజు మాట్లాడుతూ డాక్టరేట్ లభించి నందుకు ఆనందంగా, సంతోషంగా వుందన్నారు. సబ్బ వరంలో ఇంతకు ముందు ఎన్నడూ ఇటు వంటి అవార్డు రాలేదని, ఇదే ప్రథమం అని అన్నారు.

నిరుపేదలకు గత ఆరుసంవత్సరాల నుండి అనేక సేవలు చేశామని, ఇంకా ఎక్కువ సేవలు చేస్తామన్నారు. ఈ అవార్డు ట్రస్టు సభ్యుల విజయమనాశ్నరు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ పి.శ్రీనివాసరావు, సిహెచ్.సూర్య నారాయణ, పాలనాధికారి చైతన్య, రమేష్, లక్ష్మి, కార్తీక్, తారకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మాధవధార రైల్వే కార్మిక సంక్షేమ సంఘం37వ వార్షికోత్సవం



మాధవధార : రైల్వే కార్మిక సంక్షేమ సంఘం 37వ వార్షికోత్సవం మాధవధార లో జరిగింది. రైల్వేలో లోకో పైలట్ గా విధులు నిర్వహిస్తున్న పప్పల రామ మోహన్ రావు కు ఇటీవల అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా మాధవధార రైల్వే కార్మిక సంక్షేమ సంఘం ఘనంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షులు పప్పల రామచంద్ర రావు అధ్యక్షులు వావిళ్ళ పల్లి వెంకట్రావు మాట్లాడుతూ రైల్వేలో లోకో పైలెట్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ రైల్వేలో ట్రేడ్ యూనియన్ లో నాయకత్వం వహిస్తూ రైల్వే కార్మికుల అభ్యున్నతికి కృషి చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు .కార్మికుల శ్రేయస్సుకోసం యాజమాన్యంతో అనేక పోరాటాలు నిర్వహిస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా తమ సంస్థ చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మాధవధార రైల్వే కార్మిక సంక్షేమ సంఘానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న సనపల శ్రీ కాంత్, మూల మహేశ్వరరావు(భాను), తదితరులను గౌరవ అతిథిగా విచ్చేసిన కంచరాన సూర్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిహెచ్ రామ్ కుమార్, సంఘ సభ్యులు పప్పల శ్రీహరి, కె రమేష్, కె ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీలు లేక జనవాసాల మధ్య మురుగు నీరు



అచ్యుతాపురం : డ్రైనేజీలు లేక జనవాసాల మద్య (ఇండ్ల దగ్గర) మురుగు నీరు పేరుకు పోవడంతో దోమలతో, భరించలేని దుర్గంధంతో మడుతూరు కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారని జనసేన నాయకులు శనివాడ నాగేంద్ర అన్నారు .మండలంలో మడుతూరు గ్రామంలో సోమవారం ఆయన కాలనీ వాసులతో కలిసి డ్రైనేజీలు నిర్మించాలని సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు నీరు పోవడానికి వెంటనే డ్రైనేజీలు నిర్మించాలన్నారు.

ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, మాధవి, స్వాతి తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి బీజేపీ నాయకులు చేయూత



భీమునిపట్నం: భీమిలి మండలం దాకమర్రి పంచాయితీ లోని రెల్లి పేటలో పది రోజుల క్రితం ఇల్లు కాలిపోయిన మీసాల రామకృష్ణ కుటుంబం ను బీజేపీ భీమిలి, ఆనందపురం మరియు పద్మనాభం మండలాల కో -ఆర్డినేటర్ కంటుభుక్త రామా నాయుడు, బీజేపీ భీమిలి మండల కన్వీనర్ కాళ్ళ కాసులు, బిజెపి నాయకులు సంకురభుక్త ప్రకాష్ కుటుంబానికి 1000 రూపాయలు,2 బస్తాల బియ్యం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీసాల రామకృష్ణ పూరి పాక కాలిపోయి నేటికి 10 రోజులు కావస్తున్నా అధికార పార్టీ నేతలు ఇప్పటివరకూ ఒక్కరూ కూడా రాలేదని, డిపార్ట్మెంట్ వారు వచ్చి రిపోర్ట్ రాసుకొని వెళ్లిపోయారు కానీ తక్షణ సాయం కింద ఇంతవరకూ ఒక కేజీ బియ్యం కూడా ఇవ్వలేదనీ చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖలు వారి కనీస బాధ్యత మరిచారు. ఇప్పుడు ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తి గా మరిచి పోయిందనీ అన్నారు. ఇప్పుడైనా వెంటనే అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి తక్షణ సాయం అందించాలని, వారి ఇంట్లో కాలిపోయిన డాక్యుమెంట్లు వెంటనే మంజూరు చేయాలని వారు కోరారు.

బీజేపీలో పలువురు చేరిక: పద్మనాభం మండలం, కురపల్లి గ్రామంలో బిజెపి పద్మనాభం మండల అధ్యక్షుడు రెడ్డిపిల్లి శ్రీనివాసరావు,బిజెపి భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల కోఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు ఆధ్వర్యంలో పలువురు బిజెపి లో చేరారు. నాలం పద్దరాజు,ములపర్తి శ్రీను,ములపర్తి కనకరాజు,బుగత సురేష్, గంట్యాడ నాగార్జున,రిక్కా సింహాచలం, రాళ్ళపూడి రమణ,బొండపల్లి గంగులు తదితరులు ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధి పనులు కు ఆకర్షితులై బిజెపి లో చేరనట్లు తెలిపారు.

# అర్హులైన ఆశా వర్కర్ల అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి



అచ్యుతాపురం : అర్హులైన ఆశా వర్కర్ల అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిం చాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కలిపించాలని సిఐటియు మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు అన్నారు . సోమవారం సిఐటియు ఆద్వర్యంలో ఆశా వర్కర్లు మండల తహశీల్దార్ కార్యలయం వద్ద తమకు సంక్షేమ పథకాలు అందించాలని నిరసన చేపట్టి అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు . ఈ నిరసనలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లు కు రూ . 10 వేలు గౌరవేతనం ప్రభుత్వం ఇస్తుందని అనే పేరుతో ఆశా వర్కర్లు కు సంక్షేమ పథకాలు వర్తింపక చేయకపోవడం అన్యాయ మన్నారు. అర్హులైన ఆశా వర్కర్లు కు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వైఎస్ఆర్ చేయూత, ఆశా వర్కర్ల భర్తలు ఆటోలు, టైలిరింగ్ వృత్తులు చేస్తున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి సరోజిని, మంగమ్మ, వరలక్ష్మి , సత్యవతి , ఆదిలక్ష్మి తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


## ఆశాల సమస్యలపై డిఎం&హెల్త్ కార్యాలయం వద్ద ఆందోళన

విశాఖపట్నం : పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులయిన ఆశా వర్కర్స్ కు వర్తింప చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, 60 ఏళ్లు దాటిన ఆశ వర్కర్స్ కుటుంబంలో ఒకరిని ఆశ వర్కర్ గా నియమించాలని, యూనియన్ గ్రేటర్ విశాఖ నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడమైనది.



27వ వార్డు దొండపర్తిలో గల నెహ్రూ బజారు వద్ద అంగన్వాడీ స్కూల్ లో ‘మన అంగన్వాడీ పిలుస్తుంది’ కార్యక్రమం జరిగింది. గర్భిణీ స్త్రీలకు పౌష్ఠిక, ఆహార కిట్‌లు, జాగ్రత్తలు.. అలాగే పిల్లలు చదువుకి సంబంధించిన పది అంశాలు. విచ్చేసిన తల్లులు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, అంగన్వాడీ టీచర్స్, సూపర్ వైజర్ జానకి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధి గా 27వ వార్డు అధ్యక్షులు మరియు కార్పొరేటర్ అభ్యర్థి, వైఎస్సార్‌సీపీ నీలాపు సర్వేశ్వర రెడ్డి హాజరయ్యారు.

## చిట్టివలస జ్యూట్‌మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘ అధ్యక్షుడుగా జె.వి.కైలాస్‌రెడ్డి



భీమునిపట్నం : చిట్టివలస జ్యూట్‌మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘ ఎన్నిక సోమ వారం జరిగింది. కార్మిక సంఘం అధ్యక్షుడు గా జె.వి.కైలాస్‌రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ గా చిల్ల ఆదినారాయణ రెడ్డి, జాయంట్ సెకరెట్రీ గా చిల్ల కాశీ విశ్వనాద్ రెడ్డిలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో కార్మిక సంఘం నాయుకులు కార్మికులు పాల్గొన్నారు.


**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816329, 6371 ఫ్యాక్స్: 0891 2511140)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం.**ఎమ్ఎస్ఐటి/0639/ఎఎంసి/టిఇ/20-21 తేది 26 ఆగస్టు 20**

1. నేవల్ డాక్‌యార్డు, విశాఖపట్నం వద్ద పిసిలు, ఉపకరణములు మరియు నెట్‌వర్కుల కొరకు వార్షిక నిర్వహణ కాంట్రాక్టు (ఎఎమ్‌సి) కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైట్ **www.defproc.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ఆఫ్‌లైను టెండరు డాక్యుమెంటుతో ధరావతు జమ నిమిత్తము ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన **రూ.1,25,000/-ల** డిమాండ్ డ్రాఫ్టును జత చేయవలెను.
3. సీలు చేసిన ఆఫ్‌లైను టెండర్లు **“MIT”**అని మార్క్ చేసిన నేవల్ డాక్‌యార్డు, విశాఖపట్నపు విజయనగర్ గేటు వద్ద ఉన్న టెండరు బాక్సులో వేయగలరు. లేదా సదరు కార్యాలయానికి **25 సెప్టెంబరు 20 (1830 గం.లు)**లోగా చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**ప్రతి పని దేశం కోసం**

**davp 10702/11/0036/2021** **డిజిఎమ్(ఎమ్ఎస్)**

# విజయభాను

## సంపాదకీయం

### పురాతతత్వాన్ని తవ్వితీద్దాం

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయా లున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావెట్‌స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

## ప్రతిపక్ష పార్టీలు దళితుల పట్ల నిరంకుశ నియంతృత్వ వైఖరి మానుకోవాలి

- చట్టాన్ని ఎవరు చేతిలోకి తీసుకోరాదు - చంద్రబాబు దుర్మార్గపు రాజకీయాలు చేస్తున్నారు
- బాధితుడు శ్రీకాంత్ కు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్



విశాఖపట్నం : విశాఖ లో వైసీపీ యస్.సి. విభాగం అద్వర్యం లో ఎల్ఐసి బిల్డింగ్ జంక్షన్ లో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాల వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు,

ఎమ్మెల్యే గొల్ల బాబు రావుగారు, ,శెట్టి ఫాల్గుణ గారు,ఎస్ సి విభాగం నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మరియు ప్రతిపక్ష పార్టీలు దళితుల పట్ల నిరంకుశ, నియంతృత వైఖరి ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వర్యులు, ఎమ్మెల్యే లు డాక్టర్ భీంరామ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అభివృద్ధి అంటే ముందు ప్రతి ఒక్కరూ మానసికంగా అభివృద్ధి చెందాలన్నారు. బతుకు తెరువు కోసం విశాఖ కు వచ్చిన యువకుడిని కొట్టడం, మానసికంగా హింసించడం బాధాకరం. చట్టాన్ని ఎవరు చేతిలోకి తీసుకోరాదు. ఇటువంటి దాడులు జరిగినప్పుడు పార్టీలకు అతీతంగా చర్యలు తీసుకోవాలి. సంఘటన జరిగిన 24 గంటలలో నిందుతులను అరెస్టు చేశారు. దళితులు ఆదుకోవడం లో ముఖ్యమంత్రి జగన్ ముందు ఉంటారు. చంద్రబాబు ఎంతసేపు ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. మా ప్రభుత్వం హయం లో ఎంత పెద్ద వారు అయిన తప్పు చేస్తే శిక్ష తప్పదు. బాధితుడు శ్రీకాంత్ కు ప్రభుత్వం అన్ని విధాలు అదుకుంటుంది. కారంచేడు సంఘటన నుంచి దళితులు



మీద టీడీపీ హయం లో ఎన్ని దాడులు జరిగయో ప్రజలకు తెలుసు. చంద్రబాబు దుర్మార్గపు రాజకీయాలు చేస్తున్నారని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో విశాఖ అర్బన్, రూరల్ దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల ముఖ్యనాయకులు, పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధుల వినియోగంలో జిల్లా ను అగ్ర స్థానంలో నిలపాలి

- భవన నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలి - ప్రతీ రోజు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- ఇంజనీర్లు, ఉపాధి హామీ అధికారులకు - జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ ఆదేశం



విశాఖపట్నం : భవన నిర్మాణాలు త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ ఇంజనీరింగ్ శాఖలు, ఉపాధి హామీ అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధిహామీ శాఖ, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమం, ఇతర ఇంజనీరింగ్ శాఖ ల ఇంజనీర్లతో రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, అంగన్ వాడీ భవనాలు, వై. యస్.ఆర్. హెల్త్ క్లినిక్ లు, నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా విద్యా శాఖ లో చేపట్టిన కాంపౌండ్ వాల్స్ నిర్మాణాలు, భవన నిర్మాణాలు ప్రారంభించి మధ్యలో ఉన్నవి, కొత్తగా ప్రారంభించాల్సిన వాటిపై ఆయన సమీక్షించారు. మెటీరియల్ కాంపొండ్ నిధుల తో చేపట్టిన నిర్మాణాల ప్రగతిపై ప్రతీ రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. మార్చి 31 నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఐదింటిపై దృష్టి సారించాలని చెప్పారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఉన్న అన్ని ఇంజనీరింగ్ శాఖల ఎస్.ఇ.లు, ఇ.ఇ.లు, డి.ఇ.లు, ఎ.ఇ.లు అందరినీ ఈ విధులకు కేటాయిస్తామన్నారు. సిబ్బంది ఎవరైనా కోవిడ్ బారిన పడితే వారి స్థానంలో వేరొకరిని నియమించాలన్నారు. ఒక్కో నియోజక వర్గంలో వారానికి రూ.2.50 కోట్లు పనులు చేపట్టాలని, 10 నియోజక వర్గాల నుండి వారానికి 25 కోట్ల రూపాయలు పనులు చేపట్టాలని, అదనంగా మరో 150 కోట్ల రూపాయలు వస్తాయని చెప్పారు. మార్చి 31 నాటికి 350 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథక సంచాలకులు సందీప్, పంచాయితీరాజ్, గిరిజన సంక్షేమం, ఆర్.డబ్ల్యూ.ఎస్., హౌసింగ్, ఇరిగేషన్ తదితర శాఖ ల జనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఈవో ఈరంకి జగన్నాధరావు, ఏఈవో సత్యవతీ దేవి పదవీ విరమణ తో పాటు మరో ఇద్దరు పదవీ విరమణ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో అనేక పర్యాయాలు ఇంచార్జ్ ఈవోగా చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రస్తుతం డిప్యూటీ ఈవో హోదాలో పదవి విరమణ చేసిన ఈరంకి.జగన్నాధరావు దంపతులకు పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. అంతేకాకుండా ఆయన చేసిన కార్యక్రమాల గురించి పలువురు కొనియాడారు.అదే విధముగా ఏఈవో హోదాలో బండారు.సత్యవతీదేవి, సూపరింటెండెంట్ హోదాలో గొల్లు.సత్యనారాయణ, దంపతులకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు అంతేకాకుండా ఎల్.జి.ఎస్. చందక.సత్యనారాయణ, పదవీ విరమణ చేసిన వారి దంపతులను కూడా పూలమాలలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర. త్రినాథరావు,ఏసి.రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్, పాలంకి.జగన్నాధ రావు,కర్ర. శ్రీనివాస్,భ్రమరాంబ, పిఆర్వో కొండలరావు,అనకాపల్లి. ప్రసాద్,బలువు.సత్య శ్రీనివాస్,కోటమర్తి.సతీష్, లక్ష్మణస్వామి,ఎల్.శ్రీనివాస్, దామెర.కృష్ణారావు,రమణ, పెండ్యాల.భాస్కర్ రావు, వెలగా.రమేష్,పోల్నాటి.లక్ష్మీనారాయణ మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దడాల.సతీష్, కొండపల్లి.అప్పారావు,దారా. వెంకట రమణ,గుల్లా.దాసు, కొల్లు.బాబురావు,కొండి. ప్రకాష్ మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వేచలంలో రెండు పాజిటివ్ కేసులు నమోదు



దేవరాపల్లి : మండలంలోని వేచలం పి హెచ్ సి పరిధిలో మరో రెండు కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్యాధికారి బి. హారిక తెలిపారు. దీనితో వేచలంలో 38 కేసులు నమోదైనట్లు వివరించారు.

తాజాగా ఎం.అలమండ గ్రామానికి చెందిన 48 ఏళ్ళు మహిళా, 49 ఏళ్ళు వ్యక్తికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయిందన్నారు. అంతే కాకుండా దేవరాపల్లి పిహెచ్‌సి పరిధిలో సోమవారం 72 మందికి వి టి ఎం కరోనా పరీక్షలు చేసినట్లు వైద్యాధికారి ఎస్. లలితా తెలిపారు.

దేవరాపల్లి, మారేపల్లి, తెనుగుపూడి సచివాలయం సిబ్బందితో ఆయా గ్రామాలకు చెందిన వారికి ఈ పరీక్షలు జరిగాయన్నారు.

ఈ ఫలితాలు రెండు, మూడు రోజుల్లో తెలియజేస్తామన్నారు.

## తెలుగువారి మహావిష్ణువు శ్రీకాకుళేశ్వరస్వామి



### సంకీర్తన

ఆంధ్ర వల్లభుడు... ఆంధ్ర నాయకుడు... ఆంధ్ర మహా విష్ణువు... ఇంకా మరెన్నో పేర్లతో భక్తుల పూజలందు కుంటు న్నాడు శ్రీకాకు ళేశ్వర స్వామి. కలియుగంలో పాపభారం తగ్గించేందుకు ఈ స్వామి ఆవిర్భవించాడని భక్తుల విశ్వాసం. కృష్ణాజిల్లాలోని ఈ క్షేత్రానికి చారిత్రకంగానూ పౌరాణికంగానూ ఎంతో ప్రాధాన్యముంది.శ్రీకాకుళేశ్వరస్వామి... కృష్ణా జిల్లా ఘంటసాల మండలంలోని శ్రీకాకుళం గ్రామంలో కొలువై ఉన్నాడు. ప్రసిద్ధి చెందిన 108 పుణ్యక్షేత్రాల్లో ఇది 57వదిగా చెబుతారు. శ్రీకాకుళంలో స్వామివారు స్వయంభువుగా వెలసి పాపాలను హరిస్తున్నాడని భక్తుల నమ్మిక. ఈ శ్రీకాకుళ క్షేత్రం సాక్షాత్తూ బ్రహ్మదేవుని ప్రయత్నం మేరకే ఉద్భవిం చిందని పురాణ కథనం. కలి యుగంలో రోజురోజుకీ పాపాలు పెరిగిపోతున్నాయని దేవత లంతా వ్యాకులత చెందారట. వాళ్లంతా చతుర్ముఖ బ్రహ్మతో సహా భూలోకానికి వచ్చి ఒక ప్రదేశంలో మహావిష్ణువు కోసం తపస్సు ప్రారంభించారు. ఆ తపస్సుకి మెచ్చి మహావిష్ణువు ప్రత్యక్షం కాగా... 'భూలోకంలో ఈ ప్రాంతంలోనే మీరు కొలువై ఉండి భక్తుల పాపాలను హరించాలని' వారు కోరారట. అందుకు నారాయ ణుడు సమ్మతించడంతో చతుర్ముఖ బ్రహ్మ స్వయంగా శ్రీమహా విష్ణువును అక్కడ ప్రతిష్టించాడట. బ్రహ్మకు ఆకులమైనందుకు కాకుళమని పేరు వచ్చిందనీ శ్రీహరి ఆచోటనే ప్రతిష్టితు డైనందుకు కాకుళేశ్వరుడిగా కీర్తినొందాడని పురాణ కథనం. ఉపనిషత్తుల ప్రకారం బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు వరుసగా సంస్కృత, ఆంధ్ర, ప్రాకృత భాషలు అత్యంత ప్రియమైనవి. ఆంధ్రభాషపై ప్రీతిగల మహావిష్ణువే శ్రీకాకుళంలో కొలువు దీరాడనీ పురాణోక్తి. ప్రాచీనకాలంలో ఇక్కడికి సమీపంలోనున్న నదీమార్గాన వ్యాపారాలు జరుగుతుండేవి. దారినపోయే నావి కులు ఈ ప్రాంతానికి వచ్చి స్వామిని దర్శించుకుని వెళ్లేవారట. వాళ్లంతా ఈ ప్రాంతాన్ని సిరికొలను, సిరికికొలను అని పిలిచేవారట. అదే కాలక్రమేణా శ్రీకాకుళంగా మారిందని చెబుతారు. క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దంలోనే ఇక్కడ స్వామికి ఆలయం ఉండేదట. ఆపై ఇక్కడి స్వామి అదృశ్యమైపోయాడట. దాదాపు వెయ్యేళ్లపాటు ఎవ్వరికీ కనిపించలేదట. ఆ తరువాత కొన్నాళ్లకి... ఒరిస్సా పాలకుడ్కెన అంగపాలుడి ప్రధానమంత్రి నరసింహవర్మ ఓసారి కాంచీపురానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో కృష్ణా తీరానున్న శ్రీకాకుళానికి వచ్చాడు. ఈ క్షేత్ర మహిమ తెలుసు కుని, అదృశ్యమైన విగ్రహం ఎక్కడుందో కనిపెట్టి పునఃప్రతిష్ట చేయాలని నిర్ణయించుకున్నాడట. దానికోసం ఎన్నో గ్రామాల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడట. ఓరోజు రాత్రి స్వామి ఆయన కలలో కనిపించి వేమశర్మ అనే బ్రాహ్మణుడి ఇంటి ఆవరణలో ఉన్నా నని చెప్పాడట. వెంటనే నరసింహవర్మ ఆ ప్రాంతానికి వెళ్లి తవ్వ కాలు జరపగా విగ్రహం బయటపడింది. దాన్ని శ్రీకాకుళానికి తీసుకొచ్చి పునఃప్రతిష్టించినట్లు చెబుతారు.



# మణి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

## కరోనా రోగులకు సేవలు అందిస్తామని తెలిపిన డాక్టర్లు



మణి ఆసుపత్రి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నర్సీపట్నం : మల్టీ స్పెషాలిటీ "మణి"ఆసుపత్రి సేవలు నర్సీపట్నంలో అందుబాటులోకి రావడం ఎంతో ఆనందంగా ఉందని నర్సీపట్నం శాసనసభ్యులు ఉమాశంకర్ గణేష్ వెల్లడించారు. సోమవారం నర్సీపట్నం లోని సౌత్ సెంట్రల్ మాల్ ఎదురుగా "మణి" క్రిటికల్ కేర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆసుపత్రి వాతావరణం చూడగానే రోగికి సగం రోగం నయం అయ్యేలా ఆస్పత్రి వాతావరణం ఉందన్నారు. డాక్టర్ల అంతా యువకులు కావడం, ఉత్సాహంగా ముందుకు రావడం, గ్రామీణ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ఇప్పటికే కరోనా విషయంలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ఇకపై గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్ తదితర అత్యవసర సేవల కోసం ప్రజలు ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదన్నారు. కరోనా విషయంలో లక్షణాలు ఉంటే... సిగ్గుపడకుండా... ఇతరులకు చెప్పకుండా .... దాచుకుని ఇతరులకు అందించడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ పట్టణ అధ్యక్షులు కోనేటి. రామకృష్ణ, టౌన్ సిఐ స్వామి నాయుడు, మున్సిపల్ కమిషనర్ కనకారావు, మేనేజింగ్ డైరెక్టర్ మద్దిపాటి చైతన్య, చైర్మన్ రంజిత్ బూరుగుపల్లి, డైరెక్టర్ కురసా శివ కృష్ణ , సీఈఓ డాక్టర్ హరి కిషోర్, డాక్టర్ వరుణ్ కుమార్, ఆసుపత్రి మేనేజర్ మహేష్, ఆస్పత్రి సిబ్బంది వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ విలేకరులతో నిత్యం సేవలు అందించేందుకు వీలుగా ఆస్పత్రిలోనే డాక్టర్లు బస చేస్తారన్నారు. ఏ సమయంలో నైనా నా సంప్రదించవచ్చని వెల్లడించారు.



డాక్టర్ల బృందం తో ఎమ్మెల్యే గణేష్

# డిగ్రీ కళాశాలలో ఫిట్ ఇండియా కార్యక్రమం

భీమునిపట్నం : స్థానిక ఎస్ వి ఎల్ ఎం ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిట్ ఇండియా కార్యక్రమం లో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి.నాగలక్ష్మమ్మ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ వై.కుసుమ బచ్చన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆధునిక కాలంలో శారీరక వ్యాయామం ఎంతో అవసరమని అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి గ్లోరీ దయా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కోసం రైతులు తోపులాటలు

**- దేవరాపల్లి సొసైటీ వద్ద బారులు తీరిన రైతులు**
**- తోపులాటలో రైతుకు గాయాలు**
**- ఎరువు కోసం ఆందోళన చెందవద్దు : ఏ.ఓ.సృజన**



దేవరాపల్లి : ఎరువుల కోసం రైతులు తోపులాటకు సిద్ధపడ్డారు. గత 10 రోజులు నుంచి మండలంలోని నాలుగు పిఏసి ఎస్ పరిధిలో ఎరువులు అమ్మకాలు జరిగిన ఇంకా రైతుకు కావాల్సిన ఎరువు అందక పోవడంతో సోమవారం దేవరాపల్లి సొసైటీ వద్ద జరిగిన అమ్మకాలు వద్ద ఒకసారిగా రైతులు తోపులాటకు పాల్ప డడంతో కాశీపురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే రైతుకు తీవ్ర గాయాలయ్యాయి. దీనితో ఎరువు అమ్మకాలను అధి కారులు నిలుపుదల చేశారు. ఈ విషయం పై సిపిఎం నాయకులు డి. వెంకన్న మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. దీనిపై స్థానిక వ్యవసాయ అధికారిణి సృజన మాట్లాడుతూ మండలంలో నాలుగు సొసైటీల ద్వారా ఎరువు అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

రైతుకు అవసరమైన ఎరువు అందు తుందని ఆమె విలేకరులకు తెలిపారు.

# గ్రామ సచివాలయం ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలంటూ ఎండిఓకు వినతి



ఎండిఓ దుర్గా శ్యాంసుందర్ కు వినతి పత్రం అందజేస్తున్న సచివాలయం ఏఎన్ఎంలు

చోడవరం : కరోనా సమయంలోనూ తమ విధులను ఎంతో బాధ్యతగా చేపడుతున్నా నిత్యం సమస్యలు వెంటాడుతున్నాయి అని, ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే పరిష్కరించాలంటూ చోడవరం మండల ఏఎన్ఎంలు స్థానిక ఎం డి ఓ దుర్గా శ్యాంసుందర్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం లు మాట్లాడుతూ జీవో నెంబర్ 113 ప్రకారం విధులు అప్పగించాలని, అలా కాకుండా పి హెచ్ సి, గ్రామ సచివాలయాలకు అనుబంధంగా పనులు అప్పగిస్తున్నడంతో పని ఒత్తిడికి గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని వెంటనే సరి చేయాలని కోరారు. గ్రామ సచివాలయాల లో విధులకు చేరిన వెంటనే కోవిడ్ 19 రావడంతో తమకు పనిభారం పెరిగిందన్నారు. గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఫీల్డ్ సమయంలో సచివాలయాలకు వచ్చి అటెండెన్స్ ఇవ్వాల్సి వస్తుందని, దీనివలన ఫీల్డ్ వర్క్, సచివాలయం సమయం కుదరక, పనికి ఆటంకంగా మారుతుంది అన్నారు. కోవిడ్ 19 సేవలందిస్తున్న ఏఎన్ఎం లకు రక్షణ పరికరాలు, మాస్కులు, శానిటైజర్లు, పి పి ఈ కిట్లు, ఆక్స్ పల్స్ మీటర్లు, థర్మల్ స్క్రీనింగ్ మిషన్లు ఇవ్వకపోవడంతో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించాల్సి వస్తుందని వెంటనే వాటిని సమకూర్చాలి అన్నారు. అలాగే కోవిడ్ విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం లకు 50 లక్షలు బీమా సౌకర్యం కల్పించాలని, రెగ్యులర్ ఏఎన్ఎంలకు సమానంగా అన్ని రకాల అలవెన్సులు, యూనిఫామ్ లు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంత ఏఎన్ఎంలకు ఏజెన్సీ అలవెన్సులు ఇవ్వాలని, హెచ్ ఆర్ ఎ, అడిషనల్ హెచ్ ఆర్ ఏ, ఎఫ్ టి ఏ, టి ఎ, డి ఏ లు ఇవ్వాలని, 10 శాతం ఇన్సెంటివ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా చూడాలని మండల గ్రామ సచివాలయాలు ఏఎన్ఎంలు ఎండిఓ దుర్గ శ్యాంసుందర్ ను కోరారు.

# కోతకు గురైన రోడ్డు



గొలుగొండ : గొలుగొండ మండలం ఎర్రవరం నుండి పప్పుశెట్టిపాలెం గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో గల తారురోడ్డు ఇరుకుగా ఉండటంతో పాటు ఇరుపక్కలా కోతకు గురవడంతో ప్రయాణికులు, వాహనచోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డులో నిత్యం వేల మంది ప్రయాణికులు ప్రయాణం సాగిస్తున్నారు. నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డు కోతకు గురవడంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరితగతిన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ప్రయాణికులు, వాహన చోదకులు పాలకులను, అధికారులను కోరుతున్నారు.

# బీజేపీ మండల అధ్యక్షుడి దిష్టి బొమ్మ దగ్ధం

కొయ్యూరు : వైసీపీ నాయకులపై ఆరోపణలు చేసిన బిజెపి మండలాధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు దిష్టి బొమ్మను గుజ్జుమానుపాకల, చింతలపూడి గ్రామంలో వైసిపి నాయకులు ముసిలినాయుడు ఆధ్వర్యంలో మహిళలు దగ్ధం చేశారు. పార్టీపై దుష్ప్రచారం చేసినందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



అప్పలరాజు దిష్టి బమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

# శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో ముగిసిన పవిత్రోత్సవములు



విశాఖపట్నం : నగరంలో బురుజుపేటలో వేంచేసియున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో 'పవిత్రోత్సవాలు' అంగరంగా వైభవంగా జరుగుచున్నవి. 4 రోజుల పాటు జరిగిన ఈ పవిత్రోత్సవాలలో భాగంగా ఆఖరి రోజైన నేడు ఉదయం.8.00 గం.ల నుండి విఝుక్సేనారాధనము, పుణ్యాహం, అగ్ని ధ్యానములు, పూర్ణాహుతి, పవిత్ర విసర్జనము, క్షమాప్రార్ధనము, నీరాజనం, మంత్రపుష్పములు, మహాదాశీర్వచనం, ఉదయం 8.00 గం..ల నుండి విష్వక్సేన పూజ, పుణ్యాహావచనం, పవిత్ర విసర్జన, మహా పూర్ణాహుతి, ఆశీర్వచనం, తీర్థప్రసాదాల వితరణ జరిగినది. ఈ యొక్క కార్యక్రమము దేవస్థాన వేదపండితులు మరియు అర్చకులు, పి.వి.బి.ఎస్ ఆచార్యులు వారి పర్యవేక్షణలో ఏ. సాయి కిరణ్, శ్రీ కె. కిరణ్ కుమార్, ప్రి.వికనస ఆచార్యులు, రామతీర్థాలు మరియు పి. రంఘనాధాచార్యులు, శ్రీ జగన్నాధ స్వామి వాలాయం వారిచే నిర్వ హించుట జరిగినది. ఈ యొక్క కార్యక్రమములో ఉపకలెక్టర్ మరియు కార్యనిర్వాహణాధికారి యస్. జె. మాధవి మరియు ఆలయ సహాయ కార్యనిర్వాహణా ధికారి వి.రాంబాబు, వి.బి.వి. రమణ మూర్తి, పర్యవేక్షకులు ఎన్.వి.వి. ఎస్.ఎస్.ఏ.ఎన్. రాజు, ఏ. త్రిమూర్తులు పాల్గొన్నారు.

**శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి సువర్ణ పుష్పములతో అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ**

కోవిడ్-19 లాక్ డౌన్ కారణంగా శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో తేది: 01-09-2020 మంగళవారం స్వర్ణ పుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం. 7.00 గం.ల నుండి 8.00 గం..ల వరకు నిర్వహించబడును. ఈ పూజ యొక్క రుసుము రూ. 1116/-,

ఆసక్తి గల భక్తులు ఈ క్రింది తెలిపిన అకౌంటు నెంబర్లకు ఆన్ లైన్ పే మెంటు చేసి ఈ క్రింది పేర్కొన్న నెంబర్లకు ట్రాన్సాక్షన్ వివరములు, పేరు, గోత్రము తెలిపిన యెడల వారి పేరున పూజ జరిపించబడును.

ఫోన్ నెం/ వాట్స్ ఏప్ నెంబర్లు: 955078133. 6302260 299. 9291284550 లేదా Email ID: endow-eokanaka@gov.in ద్వారా తెలియజేయవలెను.

# గ్రామ సచివాలయం ఎఎన్ఎం, వార్డు హెల్త్ సెక్రటరీల సమస్యను పరిష్కరించాలని ఎమ్డిఓకి వినతి



పరవాడ : రాష్ట్ర ప్రభుత్వము నియమించిన గ్రామ సచివాలయం ఎ ఎన్ ఎం!వార్డు హెల్త్ సెక్ర్యటరీలుగా మీము విదులునిర్వర్తిస్తున్నామనీ అన్నారు.కాని ఎనిమిది నిలలుగా మాసమస్యలును పరిష్కరించడములో ప్రభుత్వము అదికారులు, పీహెచ్ సీ అదికారులుపర్యవేక్షణతో మానశికీంగా, శారీరకంగా ఎంతో వేదనకు గురౌతున్నామనీ దీనిపై తగు చర్యలు తీసుకోవాలనీ సోమవారము ఎమ్ డిఒ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రము అందజేసారు. అనంతరము స్దానిక విలేఖర్లుతో మాట్లడుతూ సచివాలయం ఎఎన్ ఎం ,వార్డు హెల్త్ సెక్రటరీల విదులను జివో నెంబర్ 113ప్రకారము అమలు చేయకుండా అటు పిహెచ్ సి ఇటు సచివాలయాలకు అనుబందంగా పనులు చేయిస్తూ ఈ కోవిడ్ లో మరింత పనీ ఒత్తిడికి గురిచేస్తున్నారు అన్నారు. వీటిని వెంటనే సరి చేయాలని కోరారు. మాకూ పీల్డ్ వర్క్ సమయంలో సైతం సచివాలయాల వద్ద అటెండ్ న్స్ ఇవ్వాలనీ ఒత్తిడి తెస్తున్నారు అని అన్నారు. మాప్రాణాలకు తెగించి ఏంతో బాద్యతతో కోవిడ్ ౼19 డ్యూటిలు నిర్వహిస్తున్న మాకు ఎటువంటి మాస్కులు, శానిటైజర్లు,పీపీఇ కిట్లు,దర్మల్ స్క్రీనింగ్ మిషన్స్ వంటివి ఏమి ఇవ్వకుండా పనిచేయిస్తున్నారనీ ఎఎన్ ఎంలు అందరూ అవేదన వ్యక్తము చేసారు.వీటీని సమకూర్చాలనీ కోరారు.కొవిడ్ ౼19లో డ్యూటిలు చేస్తున్న ప్రతిఒక్కరికి యాభై లక్షలు ఇన్సురెన్స్ సదుపాయం కల్పించాలనీ కోరారు.రెగ్యూలర్ ఏఎన్ ఎంలుకుఅమలు చేస్తున్న అన్నిరకాల అలవెన్సులు, యూనిఫాం అలవెన్సులు మాకూ వర్తింపుచేయాలనీ కోరారు.హెచ్ అర్ ఎ,అడిషనల్ హెచ్ అర్ ఎ,ఎఫ్ టిఏ, టి,ఎ,డి,ఎ లు ఇవ్వాలనీ కోరారు.కోవిడ్ డ్యూటిలో పనిచేస్తున్న సిబ్బందికి పదిశాతం ఇన్స్ టివ్ లు ఇవ్వాలనీ కోరారు. పిహెచ్ లో మిటింగ్స్ ,వీడియో కాన్ఫెరెన్స్ లకు హజరు కావాలనీ సూపర్ వైజర్లు, వైద్యాదికారులు మావిదులకూ అటంకం కలిగిస్తూ ఇబ్బందిపెడతున్నారనీ అన్నారు. వైద్య,అరోగ్య శాఖ రెగ్యులర్ ఏఎన్ ఎంలతో సమానంగా పిఅర్ సి ప్రకారము వేతనాలు అమలు చేయాలనీ డిమాండ్ చేసారు, ఈడీమాండ్లును త్వరతగతంగా పరిష్కరించాలనీ కొరారు.

ఈ కార్యక్రమంలో ఎన్ ఎంలు కె.రత్నం,సిహెచ్ ,ఇంద్ర, కె.గోపికసాయి, పి.దుర్గా,ఎమ్.గౌతిమి,పి.లోవ కుమారి,ఎ.లక్ష్మి,పి.రమాదేవి, ఎమ్. అనిత, ఎల్ శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో ఫైబర్ నెట్ సదుపాయం కల్పించండి

### - సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక డిమాండ్

### - వైఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ వినతిపత్రం



దేవరాపల్లి : మండలంలోని గ్రామీణ ప్రాంతాలతో పాటు మండల కేంద్రం దేవరాపల్లిలో ఫైబర్ నెట్ సదుపాయం కల్పించాలని సమాచార హక్కు ప్రచార ఐక్య వేదిక మండల కన్వీనర్ కె.వి. రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు దేవరాపల్లి డిప్యూటీ తహసీల్దార్ అరుణ్ చంద్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకూ ఏ ఒక్కరికీ ఫైబర్ నెట్ సౌకర్యం లేకపోవడం శోచనీయమన్నారు. లాక్ డౌన్ కారణంగా ఆన్‌లైన్ క్లాసులు వింటున్న స్టూడెంట్స్ ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వైసీపీ స్టూడెంట్ యూనియన్ నాయకులు కోలుప్రోలు శ్రీను మాట్లాడుతూ బ్యాంక్ సేవలతో పాటు, గవర్నమెంట్ ఆఫీసులు, వ్యాపార సంస్థలలో ఈ సౌకర్యం లేకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.ముఖ్యముగా విద్యార్థులు, తల్లిదండ్రులు..జేబులు చిల్లులు పడుతున్నాయని, ఎలాంటి మొబైల్లో నెట్ రీచార్జ్ కోసం ప్రతిరోజూ ఒక స్టూడెంట్కి యాభై నుంచి వంద రూపాయల పైనే రీచార్జ్ చేయాల్సివస్తుందని అన్నారు.

సమాచార హక్కు ప్రచార ఐక్య వేదిక మండల అధ్యక్షుడు కె.వి. రమణ, వైఎస్ఆర్ యూత్ అధ్యక్షుడు కొరుప్రోలు శ్రీను, విద్యార్థులు కె. తెల్లి నాయుడు, ఎర్ర సన్యాసినాయుడు, రంది వెంకట్రావు.ఉప్పు అజయ్ కుమార్, బండారు సురేష్, మిడతాడ పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ అంబాసిడర్‌గా నాయుడు రాజశేఖర్ నియామకం






విశాఖసిటీ : సామాజిక కార్యకర్త గత పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి అయిన నాయుడు రాజశేఖర్ డబ్ల్యూ ఏసీ ఇంటర్నే షనల్, పీపుల్స్ కౌన్సిల్ మినిస్ట్రీ ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ అంబాసిడర్‌గా నియమించారు. ఎందుకనగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిని ప్రశ్నిస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందడంలో లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు చేరవేయడంలో చేసిన కృషికి సమాచార హక్కు చట్టం సద్వినియోగం పరుస్తూ యువతను చైతన్య పరుస్తూ అధికారులు అవినీతిని బటబయలు పెటినందుకు వీటిని పరిగణనలోకి తీసుకొని కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల శాఖ మరియు ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ నన్ను ఆంధ్రప్రదేశ్ చీఫ్ అంబాసిడర్‌గా నియమించింది.

ఈ అవకాశాన్ని నేను మరింత సేవ చేసే అవకాశంగా వచ్చిందని పత్రికా ముఖంగా ఆశిస్తున్నాను.

# అద్భుతంగా ప్రకృతి వందన కార్యక్రమం



ప్రకృతి వందనం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను, విలువలను నెలకొల్పడంతో పాటు పంచ భూతాల పట్ల భక్తి, గౌరవం, పూజ, ప్రేమ, సంరక్షణ భావాలను యువతలో పెంపొందించడమే లక్ష్యగా ఐఎంసిటిఎఫ్ గత 10 సంవత్సరాల నుండి చెన్నై కేంద్రంగా మొదటి సారిగా ఇటువంటి కార్యక్రమాలను ప్రారంభించారన్నారు. ఈ రోజున జరిగిన కార్యక్రమానికి ఆర్‌ఎస్ఎస్ సర్ సంఘచాలక్ శ్రీమోహన్ భగవత్‌జీ ప్రత్యేక సందేశాన్ని అందించారు. కరోనా కష్టకాలంలో పంచభూతాలలో ఒకటైన వాయువు(ఆక్సిజన్) లేక

కొయ్యూరు : దేశవ్యాప్తంగా ప్రకృతి వందన కార్యక్రమం అత్య అద్భుతంగా జరిగిందని బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకులగాంధీ అన్నారు. శరభన్నపాలెంలో గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. ఐఎంసిటిఎఫ్ ఏపి అండ్ తెలంగాణా సంయుక్తంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమంలో 50లక్షల మంది వరకు వారి వారి సొంత గృహాల నుంచి పాల్గొన్నారన్నారు. మరో 50లక్షలకు పైగా ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా వీక్షించారన్నారు. విద్యార్థినీ, విద్యార్థులలో మానవ సంస్కారాలను అనేక మంది చనిపోతున్నారని వివిధ ముఖ్య అతిథులు గుర్తు చేశారు. కావున ప్రకృతి పట్ల ఎప్పుడూ సద్భావన కలిగి ఉండాలని, ఈ భావన భావితరాలకు అందజేయాలని హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల నుంచి 10వేలకు పైగా పాల్గొనగా విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి 500 మంది పైగా పాల్గన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అభ్యర్థి దూరి సత్యవతి, లోకుల కిరణ్‌మాస్టర్ దంప తులు, కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు అరిమెల రాజు, పార్ధసారది, బోడ చంటి బాబు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో డాక్టర్ పల్లా భాస్కర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు ఎస్.బి.అంజాద్బాష



కడప : కడప నగర ప్రజలకు అందుబాటులో డాక్టర్ పల్లా భాస్కర్ ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి.అంజాద్బాష పేర్కొన్నారు. సోమవారం 7 రోడ్ల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ పల్లాభాస్కర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్ బి. అంజాద్బాష,మాజీ మేయర్ సురేష్ బాబు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా డాక్టర్ పల్లా భాస్కర్ కడప నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఆగస్టు 5వ తేదీన స్టేట్ గెస్ట్ హౌస్ నందు ప్రైవేట్ ఆసుపత్రులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కరోనా పేషెంట్ లకు ప్రైవేట్ ఆసుపత్రులన్ని కరోనా పేషెంట్ లకు వైద్యం అందించేందుకు ముందుకు రావాలని సూచించడం జరిగిందన్నారు. దీంతో కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో కరోనా పేషెంట్లకు వైద్యం అందించడం జరుగుతుందన్నారు. డాక్టర్ పల్లా భాస్కర్ ఆసుపత్రి కూడా కరోనా పేషెంట్ లకు వైద్యం అందించేందుకు జిల్లా కలెక్టర్ గారిని పర్మిషన్ కోరడం జరిగిందన్నారు.

ప్రస్తుతం నగరంలోని ప్రజలు డాక్టర్ పల్లా భాస్కర్ ఆసుపత్రి సాధారణ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ తేజ, డాక్టర్ అభిలాష్, ఆసుపత్రి సిబ్బంది, నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనకు రక్ష నిబంధనలు పాటిద్దాం

### - కరోనా తరిమికొడదాం - శరగడం సిమ్మినాయుడు



పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తున్న మద్దూర్ వైసీపీ నాయకులు శరగడం సిమ్మి నాయుడు

చోడవరం : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు కరోనా సోకకుండా నిబంధనలు పాటించడం ద్వారా కరోనా వైరస్ తరిమికొట్టాలని వైసిపి నాయకులు శరగడం సిమ్మి నాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని అడ్డూరు గ్రామంలో సోమవారం కరోనా నివారణ మందును గ్రామంలో వీధులలో పిచికారి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిమ్మి నాయుడు మాట్లాడుతూ మాస్కులు ధరించడం, సామాజిక దూరం పాటించడం, బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కరోనా వైరస్ సోకకుండా చూసుకోవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాధినిరోధక శక్తిని పెంపొందించు కునేందుకు పోషకాలతో కలిగిన ఆహారం తీసుకోవడం, దినచర్యలో భాగంగా వ్యాయామం, యోగ సాధన, ధ్యానం చేయడం చేయడం అలవరచు కోవాలనన్నారు . మొత్తం మూడు రోజుల పాటు గ్రామంలో స్ప్రే చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ. సత్యనారాయణ, బి రమేష్, బి రాజు, చర్చి పాస్టర్ టీ టాస్ , కే సోము నాయుడు, జి శ్రీను, వాలంటీరు సాయి, వైయస్సార్ ఎస్సీ కాలనీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణబ్ ముఖర్జీ మృతి దేశానికి తీరని లోటు

### వైజాగ్ జర్నలిస్టుల ఫోరం (వీజేఎఫ్) కార్యవర్గం సంతాపం



విశాఖపట్నం : భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మృతి దేశానికి తీరని లోటు అని వైజాగ్ జర్నలిస్టుల ఫోరం (వీజేఎఫ్) కార్యవర్గం పేర్కొంది. సోమవారం ఆయన ఆకస్మిక మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటించింది. ఈ సందర్భంగా వీజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్. దుర్గారావులు మాట్లాడుతూ అయిదు దశాబ్దాల తన సుదీర్ఘ ప్రస్థానంలో ప్రణబ్ ముఖర్జీ అజాత శత్రువుగా నిలిచారని కొనియాడారు. తన రాజకీయ జీవితంలో అనేక పదవులను వహించిన ఆయన సామాన్యునిలానే జీవించారని కితాబునిచ్చారు. ప్రధానంగా జర్నలిస్టులు, మీడియా పట్ల ప్రణబ్ అంతులేని అభిమానం చూపేవారని అన్నారు. వీజేఎఫ్ కార్యవర్గంను రాష్ట్రపతి భవనకు 2017వ సంవత్సరంలో సాదరంగా ఆహ్వానించి సుమారు గంటకు పైగా సమయం వెచ్చించి అనేక సమకాలీన అంశాలను ప్రస్తావించిన సంఘటనను ఈ సందర్భంగా వీజేఎఫ్ కార్యవర్గం గుర్తుచేసుకుంది. జర్నలిస్టులతోనే సమాజాభివృద్ధి సాధ్యమని చెబుతూనే ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాల దృష్టికి తీసుకురావాలని ప్రణబ్ సూచించినట్లుగా పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల సమస్యలను, ఇక్కడి వెనుకబాటుతనంను వినతి పత్రం ద్వారా వీజేఫ్ కార్యవర్గం తెలియజేసినప్పుడు ఎంతగానో సానుకూలంగా స్పందించినట్లుగా చెప్పారని గుర్తు చేసుకున్నారు. ప్రణబ్ ముఖర్జీ మృతి పట్ల వీజేఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజ్ పట్నాయక్, టి.నానాజీదాడి రవికుమార్, పి.ఎన్.మూర్తి తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు.



# ఇచ్ఛా ఫౌండషన్ లో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి పుట్టిన రోజు వేడుకలు చేసిన అభిమానులు



అచ్యుతాపురం : ఇచ్ఛా ఫౌండషన్ లో మానసిక దివ్యాంగుల మధ్య మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి పుట్టిన రోజు వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు . సోమవారం మండలంలో గల కొండకర్ల లో ఇచ్ఛా ఫౌండషన్ లో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి అభిమానులు (వాడ చీపురపల్లి) ఆయన పుట్టిన రోజు సందర్భంగా మానసిక దివ్యాంగులకు ఒక రోజుకు సరిపడ భోజనం, పళ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కూండ్రపు రాజుబాబు, మాసవరపు సురేష్, కండిపిల్లి సత్య, లాలం ఈశ్వరరావు, ఎం ఎం నాయుడు , వియ్యపు దుర్గారావు తదితరులు ఉన్నారు.

# మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కన్నుమూత



మొదటి పేజీ తరువాయి

కీలక నేతల్లో ఒకరు. యాభై ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనేక ఉన్నత పదవులు నిర్వహించిన ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. కాంగ్రెస్‌లో వివాద పరిష్కర్తగా పేరు పొందారు.

**కుటుంబ నేపథ్యం..**

పశ్చిమ బెంగాల్‌లోని మిరాటిలో 1935 డిసెంబర్ 11న ప్రణబ్ జన్మించారు. ఆయన తండ్రి కె.కె.ముఖర్జీ స్వాతంత్ర్య ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు. పశ్చిమ బెంగాల్ శాసన మండలిలో కాంగ్రెస్ తరపున ప్రాతినిధ్యం వహించారు. గ్రాడ్యుయేషన్ తర్వాత ప్రణబ్ పొలిటికల్ సైన్స్, చరిత్రలో మాస్టర్స్ పట్టాలను పొందారు. కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టాను సాధించారు. సువ్రా ముఖర్జీని వివాహమాడారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ప్రణబ్ ముఖర్జీ



సతీమణి సువ్రా ముఖర్జీ 2015 ఆగస్టులో కన్నుమూశారు.

**రాజకీయ ప్రస్థానమిలా..**

రాజకీయ ప్రస్థానం ప్రారంభించడానికి ముందు ప్రణబ్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కార్యాలయంలో అప్పర్ డివిజన్ క్లర్క్‌గా బాధ్యతలు చేపట్టారు. 1963లో ఆయన విద్యానగర్ కళాశాలలో అధ్యాపకుడిగా బాధ్యతలు నిర్వహించారు. బెంగాలీ పత్రిక 'దేషర్ దక్'లో పాత్రికేయుడిగానూ పనిచేశారు. రాజకీయాల్లో ప్రణబ్ కీలక అడుగు 1969లో పడింది. నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఆయనను కాంగ్రెస్ తరపున రాజ్యసభకు పంపారు. ఆ తర్వాత ఆయన ఇందిరకు అత్యంత నమ్మకస్తుడిగా ఎదిగారు. 1973లో ఆమె మంత్రివర్గంలో బెర్త్ సాధించారు. 47 ఏళ్ల వయసులోనే 1982లో ఆయన దేశ ఆర్థిక మంత్రి బాధ్యతలు చేపట్టారు. తద్వారా భారత్‌లో అత్యంత పిన్న వయస్కుడైన ఆర్థిక మంత్రిగా గుర్తింపు పొందారు. ఇందిరకు తానే తగిన రాజకీయ వారసుడినని ప్రణబ్ భావించారు. అయితే ఆ బాధ్యతను ఆమె కుమారుడు రాజీవ్ గాంధీ చేపట్టడంతో ఆయన రాష్ట్రీయ సమాజ్‌వాదీ కాంగ్రెస్ పేరుతో సొంత పార్టీ పెట్టుకొన్నారు. 1989లో దాన్ని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. 1991లో పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆయన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా, 1995లో విదేశాంగ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1998లో కాంగ్రెస్ అధ్యక్ష పగ్గాలు చేపట్టేలా సోనియా గాంధీని ఒప్పించడంలో ప్రణబ్ కీలక పాత్ర పోషించారు. సంక్లిష్ట సమయంలో ఆమెకు మార్గనిర్దేశం చేశారు. 2004లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఆయన తొలిసారిగా లోక్‌సభ నుంచి గెలుపొందారు. 2012 వరకూ ఆయన కీలకమైన విదేశీ, రక్షణ, ఆర్థిక శాఖలను నిర్వహించారు. 2012 నుంచి 2017 వరకూ ఆయన దేశ 13వ రాష్ట్రపతి బాధ్యతలను నిర్వర్తించారు. గట్టి కాంగ్రెస్‌వాదిగా పేరొందిన ప్రణబ్ గత ఏడాది నాగ్‌పుర్‌లో జరిగిన ఒక ఆరెస్సెస్ కార్యక్రమానికి హాజరుకావడం కొన్ని వర్గాల నుంచి విమర్శలకు దారితీసింది.

**అవార్డులు:** 2019లో భారతరత్నతో కేంద్ర ప్రభుత్వం గౌరవించింది. 2008లో పద్మవిభూషణ్ పురస్కారం అందుకున్నారు. 1997లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నారు.

**ప్రణబ్ దాదా.. రాజకీయ కాళిదాసు!**

దేశ రాజకీయాల్లో ఉన్నత శిఖరాలను చూసిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మనకు ఇకలేరు. పార్లమెంటరీ వ్యవస్థనే ఔపోసన పట్టిన అపర చాణుక్యుడైన ప్రణబ్ దాదా సోమవారం సాయంత్రం దిల్లీలోని సైనిక ఆస్పత్రిలో చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. రాజకీయాల్లో ఆకాశ పాతాళాలను చవి చూసిన వాస్తవికవాది ఆయన. చరిత్ర పుటలను నాలుక కొసన పెట్టుకున్న రాజకీయ కాళిదాసు. ఏ అంశంమీదైనా అనర్గళంగా ప్రసంగించగలి వాచస్పతి. మంత్రిగా సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించడమే కాదు.. తెరవెనక మంత్రాంగం నెరపడంలోనూ సిద్ధహస్తుడు. సంక్షోభ సమయంలో చిక్కుముడులను అవలీలగా విప్పే నేర్పరి. చాణక్యం, హాస్య చాతుర్యం, గాంభీర్యం, ఆగ్రహం ఎప్పుడు ఎక్కడ ఎలా ప్రదర్శించాలో తెలిసిన ప్రణబ్ ముఖర్జీ జీవిత ప్రస్థానంలోని విశేషాలు..

**సంక్షోభ పరిష్కర్త**

పార్టీలోనూ, పార్లమెంట్ వ్యవహారాల్లోనూ సంక్షోభాలు తెలెత్తినప్పుడల్లా కాంగ్రెస్ అధిష్ఠానానికి ముందు గొర్తొచ్చేది ప్రణబ్ ముఖర్జీనే. రాజీవ్ మరణానంతరం అప్పట్లో పార్టీ అధ్యక్షుడిగా ఉన్న సీతారాం కేసరి.. తుది శ్వాస వరకు ఆ పదవిలో కొనసాగాలన్న పట్టుదలతో ఉన్నప్పుడు ఆయన్ను తప్పించే బాధ్యత సోనియా.. ప్రణబ్‌కే అప్పగించారు. 1988 మార్చి 14న ప్రణబ్ తన నివాసంలో చాణక్యం ప్రదర్శించి ఆ పనిని విజయవంతంగా పూర్తి చేశారు.







# 551 వికెట్ల వీరుడికి 51 ఏళ్లు..

## వన్డేల్లో టీమ్ఇండియా తరపున 300 వికెట్లు తీసిన ఒకే ఒక్కడు..




న్యూఢిల్లీ : టీమ్ఇండియా తరపున వన్డేల్లో 300 వికెట్లు తీసిన ఒకే ఒక్క పేసర్ అతడు. కెరీర్ మొత్తంలో 551 వికెట్లతో అదరగొట్టాడు. పురుషుల ప్రపంచకప్‌లో భారత్ తరపున జహీర్‌ఖాన్‌తో సమానంగా అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడు. అతడికన్నా ముందు సరసమైన ఫాస్ట్ బౌలర్‌గా పేరు తెచ్చుకున్నాడు. అతడే మైసూర్ ఎక్స్‌ప్రెస్‌గా పిలిచే జవగళ్ శ్రీనాథ్. ఒకప్పుడు తన బౌలింగ్‌తో ప్రత్యర్థుల ఆట కట్టించిన అతడు ఇప్పుడు ఐసీసీ మ్యాచ్ రిఫరీగా పనిచేస్తున్నాడు. ఆ దిగ్గజ పేసర్ పుట్టిన రోజు నేడు. అతడు 51వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా బీసీసీఐ, ఐసీసీ శుభాకాంక్షలు చెప్పాయి. ప్రపంచ క్రికెట్‌లో టీమ్ఇండియాకు ఇప్పుడంటే బుమ్రా, షమి, ఇషాంత్, భువనేశ్వర్‌లాంటి మేటి పేసర్లు ఉన్నారు. కానీ, ఒకప్పుడు అడపాదడపా బౌలర్లే ఉండేవారు. వాళ్లు కూడా తమకు వీలైనన్ని రోజులు ఆడి తప్పుకునేవారు. దాంతో టీమ్ఇండియా ఫాస్ట్ బౌలింగ్‌లో పెద్ద పేరేమీ లేకపోయేది. అలాంటి రోజుల్లోనే అడుగుపెట్టాడు కర్ణాటక పేసర్. తనదైన బౌలింగ్‌తో అతి తక్కువ కాలంలోనే మంచి పేరు తెచ్చుకున్నాడు. కష్టతరమైన పిచ్‌లపైనా వికెట్లు తీసి జట్టుకు విజయాలను అందించాడు. అలా వన్డేల్లో భారత్ తరపున 300 వికెట్లకుపైగా తీసిన ఒకే ఒక్క బౌలర్‌గా నిలిచాడు. చివరికి 2003 వన్డే ప్రపంచకప్‌లోనూ అద్భుత ప్రదర్శన చేశాడు. ఆ కప్పు గెలిచి కెరీర్‌ను ఘనంగా ముగింపు పలకాలని అనుకున్నాడు. కానీ, అది జరగలేదు. దాంతో ఆ వెలతితోనే క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. కాగా, అదే ప్రపంచకప్‌లో ఈ మైసూర్ పేసర్ శ్రీలంక జట్టుతో ఆడిన ఒక మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. ఆదిలోనే మార్వన్ ఆటపట్టు, జయసూర్య, అరవింద డిసిల్వ, మబారక్‌ల వికెట్లు పడగొట్టి 40 పరుగులకే సగం జట్టును పెవిలియన్ పంపాడు. తర్వాత నెహ్రా, జహీర్‌ఖాన్ మిగతా వారి పనిపట్టారు. దీంతో భారత్ 109 పరుగులకే ఆ జట్టును ఆలౌట్‌చేసి 183 పరుగుల భారీ విజయం సాధించింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత ఓవర్లలో 292/6 పరుగుల స్కోర్ చేసింది. సచిన్(97) త్రుటిలో శతకం కోల్పోయాడు. శ్రీనాథ్ పుట్టిన రోజు సందర్భంగా ఐసీసీ ఆ వీడియోను అభిమానులతో పంచుకుంది. ప్రస్తుతం ఆ దిగ్గజ పేసర్ ఐసీసీ మ్యాచ్ రిఫరీగా పనిచేస్తున్నాడు. ఇప్పటి వరకు 53 టెస్టులు, 223 వన్డేలు, 99 టీ20లకు ఆ సేవలందించాడు.

# ప్రశాంత్ భూషణ్‌కు రూపాయి విరాళం..!

## సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్‌కు సహచరుడు రాజీవ్ ధావన్ అందజేత



దిల్లీ: కోర్టు ధిక్కరణ కేసులో ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్‌కు భారత అత్యున్నత న్యాయస్థానం ఒక్క రూపాయి జరిమానా విధించిన విషయం తెలిసిందే. అయితే కోర్టు తీర్పు వెలువరించిన వెంటనే ఆయన న్యాయవాది, సీనియర్ సహచరుడు రాజీవ్ ధావన్ జరిమానా మొత్తం రూపాయిని తనకు విరాళంగా ఇచ్చినట్లు ప్రశాంత్ భూషణ్ వెల్లడించారు. ఈ విరాళాన్ని తాను మనస్ఫూర్తిగా స్వీకరిస్తున్నాని ప్రశాంత్ భూషణ్ ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, కోర్టు ధిక్కరణ కేసులో ప్రశాంత్ భూషణ్‌ను దోషిగా తేల్చిన సుప్రీంకోర్టు ఆయనకు రూపాయి జరిమానా విధించింది. ఆ మొత్తాన్ని సెప్టెంబర్ 15లోగా చెల్లించకపోతే 3నెలల జైలుశిక్ష, 3సంవత్సరాలు ప్రాక్టీస్‌పై నిషేధం విధిస్తామని కోర్టు తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో ప్రశాంత్ భూషణ్ జరిమానా చెల్లించేందుకు సిద్ధమయ్యారు.

# 'కొవాగ్జిన్' ఫేజ్-2 ప్రయోగాలకు ఏర్పాట్లు!

## తొలిదశ ప్రయోగాల్లో మెరుగైన ఫలితాలు..




భువనేశ్వర్: కరోనా వైరస్ వ్యాక్సిన్ కోసం ప్రపంచవ్యాప్తంగా పలు వ్యాక్సిన్‌లు ప్రయోగదశలో ముందున్నాయి. భారత్‌లోనూ మానవులపై క్లినికల్ ట్రయల్స్ కొనసాగుతూనే ఉన్నాయి. భారత వైద్య పరిశోధనా మండలి సహకారంతో భారత్ బయోటెక్ తయారుచేసిన 'కొవాగ్జిన్' టీకా తొలిదశ ప్రయోగాలు ఇప్పటికే కొనసాగుతున్నాయి. తాజాగా రెండోదశ క్లినికల్ ట్రయల్స్ కోసం ఏర్పాట్లు ప్రారంభించామని అధికారులు వెల్లడించారు. వీటికోసం భువనేశ్వర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఎస్‌యూఎం ఆసుపత్రి ఏర్పాట్లు చేస్తోంది. మొదటిదశ ప్రయోగాలు ఇంకా కొనసాగుతున్నాయని, ఈ సమయంలోనే రెండోదశ ప్రయోగాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని క్లినికల్ ట్రయల్స్ పర్యవేక్షకులు డాక్టర్ వెంకట్ రావ్ పేర్కొన్నారు. ఇప్పటికే ప్రయోగాల్లో పాల్గొన్న వాలంటీర్ల నుంచి రక్తనమూనాలను సేకరించి పరీక్షిస్తున్నట్లు తెలిపారు. కొవాగ్జిన్ వ్యాక్సిన్ తొలిదశలో ప్రయోగాల్లో ఇప్పటి వరకు ఎలాంటి దుష్ప్రభావాలు కనిపించలేదని ఆయన పేర్కొన్నారు. వ్యాక్సిన్ పనితీరును విశ్లేషించేందుకు పలుసార్లు (28, 42, 104, 194వ రోజు) రక్త నమూనాలను సేకరిస్తామని క్లినికల్ ట్రయల్స్ నిపుణులు వెల్లడించారు. తద్వారా వైరస్‌ను తట్టుకొనే యాంటీబాడీలు ఎంతవరకు వృద్ధిచెందుతున్నాయనే విషయంపై ఓ అంచనాకు వచ్చే వీలుంటుందన్నారు. ఐసీఎంఆర్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 12కేంద్రాల్లో కొవాగ్జిన్ వ్యాక్సిన్ ప్రయోగాలను చేపట్టింది. వీటిలో భువనేశ్వర్‌లోని ఐఎంఎస్-ఎస్‌యూఎం కూడా ఒకటి. ఇదే కాకుండా ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ తయారుచేసిన వ్యాక్సిన్‌పై కూడా పుణెలో క్లినికల్ ట్రయల్స్ జరుగుతున్న విషయం తెలిసిందే.

# సీఎం జగన్ అపాయింట్‌మెంట్ కోరా -బాలకృష్ణ




హిందూపురం: రాష్ట్రంలో అభివృద్ధి సన్నగిల్లిందని.. ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపులు పెరిగాయని ప్రముఖ సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ విమర్శించారు. హిందూపురంలో ప్రభుత్వ ఆస్పత్రికి రూ.55లక్షల విలువైన కరోనా నివారణ ఔషధాలు, పరికరాలను అందజేశారు. అనంతరం మీడియాతో బాలకృష్ణ మాట్లాడారు. తాను ఎక్కడున్నా నియోజకవర్గ అభివృద్ధికి శ్రమిస్తానని చెప్పారు. హిందూపురం అభివృద్ధిపై చర్చించేందుకు సీఎం జగన్‌ను ఇప్పటికే రెండుసార్లు అపాయింట్‌మెంట్ కోరానని.. మరోసారి సమయం అడిగి సీఎంను కలుస్తానని తెలిపారు.

# నూతన్ నాయుడిని ఎందుకు అరెస్టు చేయరు?

## మాజీమంత్రి నక్కా ఆనందబాబు



గుంటూరు: దళితులపై దాడులను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నిరసనలు చేపట్టింది. అధికార వైకాపా నాయకులు రెచ్చిపో తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని తెలుగు దేశం నేతలు ప్రశ్నిం చారు. బడుగులను హింసిస్తూ వైకాపా నేతలు రాక్షసానందం పొందు తున్నారని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మండిపడ్డారు. విశాఖ కేసులో నూతన నాయుడిని ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. నూతన్ నాయుడు వైకాపా సిద్ధాంత కర్త కాబట్టే చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వైకాపా అధికారంలోకి రావడానికి కృషి చేసిన దళితులపైనే కక్షగట్టడం దారుణమన్నారు. దళితుల ఓట్లతో గెలిచి వారిపైనే దాడులు చేయడం దారుణమన్నారు. దళితులపై వరుస ఘటనలకు నిరసనగా..గుంటూరులో దీక్షకు దిగారు. ఎస్సీల పట్ల పాలకపక్షం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ధ్వజమెత్తారు. దళితులపై దాడుల వివరాలతో ముద్రించిన పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

# అర్హత గల లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు

## రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించాలన్నారు. సోమవారం ఆయన భీమిలీ నియోజకవర్గం జీవీఎంసి 3వ వార్డులో రూ.20 లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందరికీ తెలిసేలా ప్రతి గ్రామం, వార్డులో సచివాల యాల వద్ద లబ్ధిదారుల పేర్లతో ప్రదర్శించాలన్నారు. ప్రతివారం నియోజకవర్గంలో సమీక్షలు నిర్వహించి సమస్యలను ఏమైనా ఉంటే సత్వరం పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. వార్డుల్లో నీటి సమస్యలు పరిష్కరిస్తామని, హాస్పిటల్ ని మరింత అభివృద్ధి చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. నవతార్నాలతో పాటుగా ప్రజా సమస్యలను పాదయాత్రలో తెలుసుకొన్న సీఎం జగన్మోహన్ రెడ్డి అడగకముందే అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టారన్నారు. పరిపాలన రాజధాని తో భీమిలీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

మత్యకారుల అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. అధికారులు, నాయకులు సమన్వయంతో పని చేయాలన్నారు. కొంతమంది అదే పనిగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమానికి అడుగడుగున అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వం లో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, తమది పేదల ప్రభుత్వమని అన్నారు. భీమిలీ నియోజకవర్గంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారిస్తామని తెలిపారు.అనంతరం వైఎస్సార్ చేయూత ద్వారా లబ్ధిదారులకు చెక్కులను అందించారు. అనంతరం 3వ వార్డు పరిధిలోని వార్డు వాలింటర్స్, సచివాలయల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అక్కడి ప్రజలతో, సిబ్బందితో మాట్లాడి స్థానికంగా గా ఉన్న సమస్యలను తెలుసుకున్నారు.

ఈ ఈ కార్యక్రమం లో నియోజకవర్గ కన్వీనర్ ముత్తెంశెట్టి మహేష్,జోనల్ కమీషనర్ సి.హెచ్ గోవిందరావు, ఎమ్మార్వో ఈశ్వరరావు , ఎ.ఇ సుమన్, ఇ.ఇ శంకర్రావు, వైకాపా 3వ వార్డు కార్పోరేట్ అభ్యర్థిని మైలపల్లి భారతి, 4వ వార్డు కార్పోరేట్ అభ్యర్థి దౌలపిల్లి కొండబాబు, వైకాపా నాయకులు మైలపల్లి షణ్ముఖరావు, ఎస్. కరుణాకర్ రెడ్డి, మైలపల్లి లక్ష్మణరావు,అల్లిపిల్లి నర్సింగరావు, వాసుపల్లి కొండబాబు, చెల్లూరి గౌరినాయుడు, జీరు వెంకటరెడ్డి, కొప్పలరమేష్,డి హరికిరణ్ రెడ్డి, ఆర్ ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ప్రణబ్ ముఖర్జీ మృతికి గీతం సంతాపం

### - గీతంతో ప్రణబ్ ముఖర్జీ స్మృతులు మరువలేనివి



సాగర్ నగర్ : భారతమాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మరణం పట్ల గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. గత ఏడాది ఆగష్టు నెలలో జరిగిన గీతం 39వ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రణభ్ ముఖర్జీకి గీతం ఫౌండేషన్ అవార్డును అందజేసిన స్మృతులు ఇంకా మరచిపోలేదని, ఆయన గీతం వేదికగా ఉన్నత విద్యారంగానికి పలు సూచనలు చేశారని వైస్ ఛాన్సలర్ గుర్తు చేసుకున్నారు. గీతం అవార్డును స్వీకరించడం ద్వారా ప్రణభ్ ముఖర్జీ ని గీతం కుటుంబంలో సభ్యుడిగా భావించామని పేర్కొన్నారు. గీతం ఆ విధంగా గొప్ప ఆప్తుడిని కోల్పోఇందని, విశ్వ విద్యాలయం తరపున ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పత్రికా సంబంధాల అధికారి, గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం.




# ప్రణబ్ ముఖర్జీ మృతి పట్ల డిప్యూటీ సీఎం ధర్మాన సంతాపం



అమరావతి: భారతరత్న, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మృతి పట్ల ఏపి డిప్యూటీ సీఎం, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అమరావతి నుంచి సోమవారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్లర్క్ స్థాయి నుంచి ఉపాధ్యాయుడిగా మొదలుపెట్టి రాష్ట్రపతి వరకు సాగిన ప్రణబ్ ప్రస్థానం ఎందరికో స్ఫూర్తి దాయకం అన్నారు. ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో మచ్చ లేని నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. అజాత శత్రువుగా పేరు పొందిన చాలా కొద్దిమంది నేతల్లో ప్రణబ్ముఖర్జీ ఒకరని కొనియాడారు. ఆయన లేని లోటు పూడ్చలేని కృష్ణదాస్ చెప్పారు.

# ప్రణబ్ ముఖర్జీ మృతి దేశానికి తీరని లోటు

### - విదేశీ, రక్షణ, వాణిజ్య, ఆర్థిక మంత్రిగా దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు

### - ప్రణబ్ ముఖర్జీకి విశాఖ ఎంపీ ఎంవీవీ ఘన నివాళులు



(ఫైల్ ఫోటో)

విశాఖపట్నం : భారత మాజీ రాష్ట్రపతి, మృతి పట్ల విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ సంతాపం తెలిపారు. 13వ రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. విదేశీ, రక్షణ, వాణిజ్య, ఆర్థిక మంత్రిగా ఆయన దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని కీర్తించారు. అతి కీలకమైన చట్టాలను చేయడంలోనూ, రైట్ టూ ఇన్ఫర్మేషన్, రైట్ టూ ఎంప్లాయ్‌మెంట్, ఆహార భద్రత, ఆధార్ కార్డు, మెట్రో రైలు వంటి వాటిని తీసుకురావడంలో ప్రణబ్ తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు.

ప్రణబ్ ముఖర్జీ గొప్ప వక్త, పరిశోధకులు, మేధావి, నాయకునిగా కీర్తి గడించారని అన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామన్నారు.

## జివిఎంసి కమిషనర్

# ఇ-స్పందన నిర్వహణ



విశాఖపట్నం : పట్టణ పరిధిలో కరోనా వైరస్ వ్యాప్తి చెందుతుండడం వలన ప్రజల వద్ద నుండి విన్నపములు నేరుగా స్వీకరించేందుకు అవకాశము ఉండుటలేదు. కావున, దీన్ని దృష్టిలో పెట్టుకొని అంతర్జాల సహాయముతో ఫేస్ బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల వద్ద నుండి విన్నపములు సోమవారం ఇ-స్పందన కార్యక్రమంలో జి.వి.ఎం.సి.. కమిషనర్ డా. జి. సృజన స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి ఫిర్యాదులపై వివరణ ఇస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కమిషనర్ తెలిపారు. ఈ ఇ-స్పందన కార్యక్రమంలో పట్టణ పరిధిలో పలు ప్రాంతాల నుండి మొత్తము 146 ఫిర్యాదులు రాగా, అందులో 59 సాధారణ విచారణలు కాగా మిగిలిన 87 వివిధ విభాగాలకు సంబందించిన ఫిర్యాదులు. అందులో 26 ప్రజారోగ్య విభాగానికి సంబందించినవి, 12 పబ్లిక్ వర్క్స్ విభాగానికి సంబందించినవి, 13 పట్టణ ప్రణాళికా విభాగానికి సంబందించినవి, 08 నీటి సరఫరా విభాగానికి సంబందించినవి, 12వీధి లైట్ల విభాగానికి సంబందించినవి, 02 రెవెన్యూ విభాగానికి సంబందించినవి, 08 యు.సి.డి విభాగానికి సంబందించినవి, 03 యు.జి.డి. విభాగానికి సంబందించినవి, 02 ఐ. టి. విభాగానికి సంబందించినవి మరియు 01 సాధారణ పరిపాలనా విభాగానికి సంబందించినవి స్వీకరించుట జరిగినదని కమిషనరు తెలిపారు. ఈ స్పందన కార్యక్రమంలో పలుచోట్ల క్రొత్తగా రోడ్ల నిర్మాణం కొరకు, వీధి దీపాలు కొరకు, పందులు నివారణ కొరకు, ఆక్రమణలు మరియు అనధికార నిర్మాణాలపై ఫిర్యాదులు స్వీకరించడమైనదని కమీషనర్ తెలిపారు. అనంతరం, కమిషనర్ ఇ-స్పందన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రజావినతులు ఇ-స్పందన కార్యక్రమం ద్వారానే కాకుండా, మీ సమీపంలోనున్న వార్డు సచివాలయాల్లో, ప్రధాన కార్యాలయంలో, విజ్ఞప్తులు, వినతులు, అర్జీల ద్వారా సమస్యలు పరిష్కరించుకోగలరని, ఈ అవకాశాన్ని ప్రజలు గమనించి వినియోగించుకోవాలని కమిషర్ విజ్ఞప్తి చేశారు. ఈ ఇ-స్పందన కార్యక్రమంలో సమస్యలపై 146 మంది స్పందించి, వివరణలు తెలిపి, విన్నపములు సమర్పించారు. వీటిపై తగు చర్యలు తీసుకొనే నిమిత్తం సంబంధిత ప్రధాన విభాగపు అధికారులు / జోనల్ స్థాయి అధికారులకు పంపడానికి కమిషనర్ చర్యలు తీసుకున్నారు.

### మహానేత వర్ధంతి సందర్భంగా గ్రేటర్ పరిధిలో

## అన్ని వార్డుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

### - వైకాపా నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్



మద్దిలపాలెం: సెప్టెంబర్ 2 (బుధవారం) దివంగత మహానేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి 11 వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ పరిధిలో గల 98 వార్డ్ లో సేవా కార్య క్రమాలు నిర్వహించాలని వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ వైసీపీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మహానేత జ్ఞాపకాలను స్మరిస్తూ నివాళులు అర్పించాలని అన్నారు. రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి ఆదేశాలు మేరకు పార్టీ శ్రేణులు తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా తెలిపారు.

# ప్రతిపక్షం ఉన్నట్లు బాబు భ్రమ కల్పిస్తున్నారు

### వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఎమ్మెల్యే అంబటి రాంబాబు



తాడేపల్లి: దళితులపై దౌర్జన్యం చేస్తే ఎంతటి వారినైనా ప్రభుత్వం ఊపేక్షించదని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే అంబటి రాంబాబు అన్నారు.

ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. దళితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హెచ్చరించారని తెలిపారు. చంద్రబాబు హైదరాబాద్‌లో ఉండి జూమ్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. బాబును ప్రజలు మరిచిపోయారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు దుష్ట రాజకీయాలకు ఎల్లో మీడియా వత్తాసు పలుకుతోందని దుయ్యబట్టారు. ప్రతిపక్షం ఉన్నట్లు చంద్రబాబు భ్రమ కల్పిస్తున్నారని తెలిపారు. ఏ రాష్ట్రంలో చేయని సంక్షేమ కార్యక్రమాలు ఏపీలో అమలవుతున్నాయని పేర్కొన్నారు. రివర్స్ టెండరింగ్ ద్వారా ప్రభుత్వం రూ.4వేల కోట్లు ఆదా చేసిందని చెప్పారు. సీఎం జగన్ చేస్తున్న సంక్షేమాన్ని ఎల్లో మీడియాలో ప్రచురించదని, కానీ బాబు కుట్ర రాజకీయాలను మాత్రం హైలెట్ చేస్తారని అంబటి విరుచుకుపడ్డారు. చంద్రబాబు, ఎల్లో మీడియా కలిసి ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని మండిపడ్డారు. అక్రమ మైనింగ్ జరుగుతుందనడం అవాస్తవమని స్పష్టం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలకు ఎలాంటి విచారణకైనా సిద్ధమని చెప్పారు. ఎల్లో మీడియా ద్వారా తనపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తనపై దురుద్దేశంతో కావాలనే పిల్ వేశారని చెప్పారు. అధికారులు తనను బ్లాక్‌మెయిల్ చేయాలని తప్పుడు కేసులు వేశారన్నారు. మైనింగ్ దొంగలకు సహకరించలేదనే తనపై తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారు.

# సెప్టెంబరు నెలలో అప్రమత్తంగా ఉండాలి

### కోవిడ్ రోగుల చికిత్స అత్యంత ప్రాధాన్యత అంశం

### ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నది

### నోడల్ అధికారులు సేవాభావంతో పని చేయాలి

### జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్



విశాఖపట్నం : స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని కోవిడ్ ఆసుపత్రుల నోడల్ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కోవిడ్ ఆసుపత్రులలో రోగులకు అందు తున్న సేవల పై సమీక్షిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన రోగుల ఆరోగ్య పరిరక్షణకు, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. సెప్టెంబరు నెల కీలకమని, అప్రమత్తంగా ఉండాలన్నారు. నోడల్ అధికారులు సేవాభావంతో పనిచేయాలని కోరారు. కోవిడ్ ఆసుపత్రులు గా గుర్తించబడిన ప్రైవేటు ఆసుపత్రుల్లో మానవ వనరుల కొరత అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం తన నిధులతో డాక్టర్లు, నర్సులు, హెల్ప్ డెస్క్ మేనేజర్లు, ఇతర సిబ్బందిని రిక్రూట్ చేసిందని తెలిపారు. వారి అటెండెన్స్ ను నోడల్ అధికారులు ధృవీకరించాలని, అప్పుడే జీతభత్యాలు చెల్లించగలమని తెలిపారు. ప్రతి ఆసుపత్రి లో హెల్ప్ డెస్క్ ను నిర్దిష్ట ప్రమాణాల మేరకు నిర్వహించాలన్నారు. అడ్మిషన్లు, డిస్చార్జిల డేటా, ఖాళీ గా ఉన్న బెడ్ల వివరాలు ఎప్పటికప్పుడు మాతా, శిశు సంరక్షణ పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని, ఆసుపత్రిలో డిస్ ప్లే బోర్డు లపై ప్రదర్శించాలన్నారు. 2 ల్యాండ్ లైన్ టెలిఫోన్ లు ఏర్పాటు చేసుకోవాలని, ఒక ఫోన్ తో ఆసుపత్రి వార్డుల్లోని సిబ్బందితో సంప్రదించి, రోగి బంధువులకు సరియైన సమాచారాన్ని అందించాలని, ఇంకొక టెలిఫోన్ ద్వారా బయటి నుండి వచ్చే కాల్స్ కు సమాధానమిచ్చి, వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయించాలని కోరారు. వార్డుల్లో గల సీసీటీవీ కెమెరా పుటేజి ని గమనించాలని, రోగులకు సక్రమంగా సేవలు అందేలా పర్యవేక్షించాలన్నారు. జాయింట్ కలెక్టర్ గోవింద రావు ఆసుపత్రులను తనిఖీ చేయాలని, ప్రతిరోజూ టెలికాన్ఫరెన్సు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోవింద రావు, డిఆర్ఓ ఎ.ప్రసాద్, ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, అడిషనల్ డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, ఆరోగ్య జిల్లా కోఆర్డినేటర్ భాస్కరరావు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com